

నిష్పక్షపాతం.. సత్యనిష్ట..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 30 • పేజీలు : 8 • బుధవారం 30 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur| Ongole| Nellore Tirupati

## చంద్రబాబుతో కపిల్‌దేవ్ భేటీ

- గోల్ఫ్‌కోర్స్ ఏర్పాటుపై ఆసక్తి



**అమరావతి,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్..ఎపి సిఎం చంద్రబాబును ఉండవల్లి నివాసంలో కలుసుకున్నారు. ఎపిలో గోల్ఫ్‌కోర్స్ ఏర్పాటుకు సంబంధించి చర్చించినట్లు సమాచారం. ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఉండవల్లిలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ మిగతా 7లో

## మోదీపై ఖర్గే మండిపాటు

- సెబీ ఛైర్మన్‌ను రక్షించేందుకు యత్నిస్తున్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,అక్టోబరు 29 :** ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. సెబీ ఛైర్మన్ మాధబి పురిబచ్‌ను రక్షించేందుకు ప్రధాని తీవ్రంగా మిగతా 7లో

## కిమ్ హత్యకు కుట్ర..?

- భద్రతను కట్టుదిట్టం చేసిన ఉత్తరకొరియా



**ఉత్తరకొరియా,అక్టోబరు 29 :** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ హత్యకు కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. ఈమేరకు దక్షిణ కొరియాకు చెందిన స్పై ఏజెన్సీ చట్ట సభ్యులకు ఈ విషయాన్ని మిగతా 7లో

## సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య బీమా

- ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం
- ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు
- గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ప్రారంభం
- దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి
- కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం,సగం ప్రయోజనం
- ఢిల్లీ,పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి మోదీ క్షమాపణలు




- రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం
- 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

**న్యూఢిల్లీ,అక్టోబరు 29 :** దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద దే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో మిగతా 7లో

## ఎపికి పరిశ్రమలు రావాలి

- కొనసాగుతున్న లోకేశ్ అమెరికా పర్యటన
- పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖులతో భేటీ
- మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో చర్చలు
- శంతను నారాయణన్‌తోనూ లోకేశ్ భేటీ
- ఆపిల్ సంస్థ కార్యాలయం సందర్శన
- ఎపికి రావాలని సత్య నాదెళ్లను కోరిన లోకేశ్



**అమరావతి,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక):** పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాల పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పలువురు ప్రముఖులను కలిసి చర్చిస్తున్నారు. ఎపి పెట్టుబడులకు అనుకూలమని మిగతా 7లో



## పుంగనూరు అల్లర్ల కేసు..

- హైకోర్టులో మిథున్‌రెడ్డికి ఊరట..
- వారిపై ఎలాంటి చర్యలకు పూనుకోవద్దు
- పోలీసులకు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు
- మిథున్‌రెడ్డితో సహా ఐదుగురికి ముందస్తు బెయిల్ మంజూరు

**అమరావతి,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజంపేట లోక్‌సభ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది.. పుంగనూరు అల్లర్ల కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు.. రెండు మిగతా 7లో

## హామీలకు కట్టుబడి ఉన్నాం..



- ప్రజలకు 'ఉచిత ఇసుక' అమలు చేస్తున్నాం..
- గతంలో పారిశ్రామిక వ్యవస్థ మొత్తం సర్వనాశనం
- మంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు

**విశాఖ,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వ పాలనలో మైనింగ్ వ్యవస్థను మాఫియా మాదిరిగా చేశారని.. భూ మిగతా 7లో

## 'అమ్మగా' నాకు ఇద్దరు సమానమే

- ఆస్తుల పంపకం జరగనే లేదు
- షర్మిలకు అన్యాయం చేయడం తగదు..
- వైఎస్ ఆస్తుల్లో ఇద్దరికీ సమాన వాటా ఉంది..
- తల్లిగా ఇద్దరికీ న్యాయం జరగాలన్నదే ఆకాంక్ష
- అబద్దాలు చెబుతున్న వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి
- వైఎస్ అభిమానులకు విజయమ్మ బహిరంగ లేఖ



**అమరావతి,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక):** దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తులు పంచారన్నది అవాస్తవమని ఆయన భార్య వైఎస్ విజయమ్మ తేల్చిచెప్పారు. తాను మిగతా 7లో

## కేంద్రం కీలక నిర్ణయం



- క్యాన్సర్ ఔషధాలపై కీలక ఆదేశాలు జారీ చేసిన కేంద్రం..
- వ్యాధితో బాధపడుతున్న వారికి ఊరట నిచ్చేలా ఆదేశాలు
- క్యాన్సర్ ఔషధాల ధరలు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ

7 లో

## ఉచిత సిలిండర్ పథకం..

- ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ ప్రారంభం
- ఉచిత సిలిండర్ కోసం పాత విధానంలోనే..
- సిలిండర్ తీసుకునేటప్పుడు డబ్బు చెల్లించాలి
- 48 గంటల్లో ఆ డబ్బు మొత్తం మీ ఖాతాల్లో డిపాజిట్ ..



**అమరావతి,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి సంబంధించి బుకింగ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం మిగతా 7లో

## 1.19 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలి..



- ఏ ప్రాజెక్టుకు వెళ్లినా మాజీ సిఎం జగన్ విధ్వంసమే..
- జగన్ పాలన వెలుగొండ ప్రాజెక్టుకు శాపం..
- గతంలో ఈ ప్రాజెక్టుకు రూ.170 కోట్లు ఖర్చు
- రెండు దశల్లో వెలుగొండను వెంటనే పూర్తి చేయాలి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** 2014 -19లో గత తెలుగుదేశం పాలనలో వెలుగొండ ప్రాజెక్టుకు రూ. 1373 కోట్లు కేటాయించి, 13 19 కోట్లు ఖర్చు చేశా మని,గత అయిదేళ్ళ జగన్ పాలనలో రూ. 3,518 కోట్ల బడ్జెట్ కేటాయించి, కేవలం రూ.170 మిగతా 7లో



## ఎపిని గాడిలో పెడతాం

- కుటుంబ సమస్యను తెదేపాకు అంటగడతారా?
- అబద్ధాలు చెప్పి నిజాలు చేయాలని చూస్తోన్న వైకాపా
- కుటుంబ సమస్యను బహిర్గతం చేసుకోవడం తప్పు
- మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుమల,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక):** ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు మంచి ప్రణాళికతో మిగతా 7లో

## విమాన టికెట్ల ధరలను నియంత్రించాలి





- కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రికి నారాయణ లేఖ
- అడ్డగోలుగా టికెట్ రేట్లు పెంచుతున్న విమానయాన సంస్థలు
- ప్రయాణ దూరం మారనప్పుడు టికెట్ ధరలు ఎలా పెంచుతారు..
- విమానశాఖ ప్రజల కోసం పనిచేయాలని నారాయణ డిమాండ్
- విమాన టికెట్ల ధరలు ప్రజలకు అనుకూలంగా ఉండాలి
- విమాన టికెట్ల ధరలపై సీపీఐ నారాయణ సీరియస్..

**అమరావతి,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** విమాన టికెట్ల ధరలపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఫైర్ అయ్యారు. టికెట్ ధరలకు సంబంధించి కేంద్ర పౌర విమాన యానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు నారాయణ లేఖ రాశారు. విమాన ప్రయాణికులను మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# దర్యాప్తు సంస్థలంటే భయం ఉండాలి

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్ధత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మీ సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగిం చుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదేశీయుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడింది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగు తున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పని చేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసు కున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూట గట్టుకుంది.

# సజీవ స్వరూపాలు..వడ్డాది పాపయ్య చిత్రాలు





తెలుగు చిత్రకళా ప్రపంచంలో సాటిలేని ప్రతిభావంతుడు వడ్డాది పాపయ్య. తన అపురూప చిత్రాలతో తెలుగు ప్రజల మనసుల్లో నిలిచిపోయిన సహజ కళాకారుడు అనేక మంది స్ఫూర్తి ప్రదాత. ఆయన చిత్రాలు తెలుగు సాహిత్యం, పౌరాణిక కథానికలు, గ్రామీణ జీవనశైలిని చక్కగా ప్రతిబింబించేలా ఉంటాయి.వడ్డాది పాపయ్య 1921 సెప్టెంబర్ 10న శ్రీకాకుళం జిల్లాలో జన్మించారు. తండ్రి రామమూర్తి డ్రాయింగ్ టీచర్ కావడంతో చిన్ననాటి నుంచే చిత్రకళ పట్ల ఆయనకు మక్కువ కలిగింది. పాపయ్య పెరిగిన వాతావరణంలో కుంచెలు, రంగులతో కలిసిపోయే కళాజీవితం ఉన్నది. ఇది ఆయనలోని సృజనాత్మకతను పెంచింది.పాపయ్య చిన్నప్పటినుంచి చిత్రకళ పట్ల ఆసక్తి చూపిస్తూ, వివిధ రూపాల్లో తన శైలిని అభివృద్ధి చేసుకున్నారు. చిన్ననాటి నుంచే గ్రామీణ జీవితం, ప్రకృతి దృశ్యాలు ఆయన చిత్రాలకు ప్రేరణగా నిలిచాయి. రాజా రవివర్మ, దామెర్ల రామారావు ల చిత్రకళా తపస్సును ఆదర్శంగా ఎంచుకున్న పాపయ్య, అడవి బాపిరాజు నుంచి గొప్ప భావుకతను అంది పుచ్చుకున్నారు. వడ్డాది పాపయ్య చిత్రకళలో ఒక కొత్త శైలికినాంది పలికారు. ఆయన చిత్రం ప్రతి చిన్న విషయాన్ని స్వచ్ఛమైన, సహజమైన రూపంలో తీసుకు వస్తుంది. ఆయా చిత్రాలలో ప్రతీ రేఖ, ప్రతి రంగు చిత్రాన్ని మరింత ముద్రించే విధంగా ఉంటుంది. ఆయన చరిత్ర, పురాణ కథలు, సామాజిక అంశాలను అద్భుతంగా చిత్రించడంలో దిట్ట.వడ్డాది పాపయ్య రచించిన చిత్రాలలో రామాయణం, పంచతంత్రం, మహాభారతం వంటి పురాణ ఇతిహాసాలకు సంబంధించిన కథానికలు ముఖ్యంగా నిలిచాయి. ఎగురుతున్న హనుమంతుడు, గోపికాకృష్ణుల రాసలీల, పార్వతి, శకుంతల, లక్ష్మి, ధనలక్ష్మి, శివపార్వతులు, గంగావతరణం మొదలైన పౌరాణిక ఊహాత్మక బొమ్మలను గీచారు. ఆయన చిత్రాలు తెలుగు సాహిత్యానికి ఒక సజీవ రూపాన్ని సంతరింప చేశాయి. ప్రత్యేకించి పంచతంత్రం చిత్రాలు, పిల్లల హృదయాలను ఆకర్షించే విధంగా ఉంటాయి. పాపయ్య పురాణ గాథలను చిత్రించిన విధానం ద్వారా కథలు కళాత్మకంగా జీవింప జేయబడ్డాయి.వడ్డాది పాపయ్య చిత్రాలు చూడగానే ఆకర్షిస్తాయి. ఆయన చిత్రాలలోని రంగుల వాడకం, కాంతి-చాయా ప్రభావాలు చూపించే సామర్థ్యం అత్యద్భుతంగా ఉంటాయి. ప్రత్యేకంగా గ్రామీణ దృశ్యాల చిత్రణలో ఆయన చూపిన శైలి చక్కని నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రతి వ్యక్తి ముఖాల్లో భావాలను ప్రతిబింబించడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం, ప్రతి దృశ్యాన్ని సహజంగా చిత్రించడంలో ప్రతిఫలిస్తుంది. చిత్రకారుడిగా మాత్రమే కాకుండా, పాపయ్య పత్రికా రంగంలో కూడా తన ప్రతిభను చాటారు. తెలుగు పత్రికలు, మాసపత్రికలు ఆయన చిత్రాలతో అలంకరించ బడ్డాయి. ఈ పత్రికా బొమ్మలు ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన వాటిని తీర్చిదిద్దారు. పత్రికల్లోని ఆయన బొమ్మలు, ప్రత్యేకించి పౌరాణిక పాత్రలు, సాంప్రదాయ వస్త్రధారణ, ప్రాచీన జీవనశైలికి ఆయన విన్యాత్న రూపాన్ని అందించారు. రేరాణి, అభిసారిక, భారతి పత్రికలలో ప్రచురితమైన బొమ్మలలో ఒక సంచలన చిత్రకారుడుగా పత్రికా ప్రపంచానికి చేరువయ్యారు. తత్ఫలితంగా తెలుగు సినీ ప్రముఖుడు చక్రపాణి తమ సంస్థ ప్రచురణలైన చందమామ, యువ పత్రికలలో బొమ్మలు వేసే ఉద్యోగం ఇచ్చారు. ఒక్క "చందమామ" పత్రికలోనే దాదాపు మూడు దశాబ్దాల పర్యంతం తన సహజ శైలిలో బొమ్మలు చిత్రిస్తూ, ఒకే పత్రికలో కొనసాగటం తెలుగు పత్రికా రంగంలో ఒక పెద్ద రికార్డు.వడ్డాది పాపయ్య సాధారణంగా సరళమైన వ్యక్తిగా, స్నేహపూర్వక స్వభావంతో కళాభిమానులతో మెలిగేవారు. సరళమైన జీవిత శైలిని అనుసరించిన పాపయ్య, కళాభిమానులతో గడపడంలో ప్రత్యేక ఆనందం పొందేవారు.వడ్డాది పాపయ్యకు తెలుగు చిత్రకళాభిమానుల నుండి ఎల్లప్పుడూ ప్రశంసలు అందాయి. అతని చిత్రాలలో భావాలను స్పష్టంగా చూపించడం, ప్రతి చిన్న విషయాన్ని చిత్రంలో ప్రతిబింబించడంలో ఆయన ప్రతిభ అనన్యమైనది. అయితే కొందరు విమర్శకులు ఆయన చిత్రాల్లో మరింత లోతు ఉండాలని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, పాపయ్య దశాబ్దాలుగా చిత్రకళా రంగానికి అందించిన సాయానికి ప్రజలు ఎల్లప్పుడూ ఆయనను ప్రశంసిస్తూనే ఉంటారు.వడ్డాది పాపయ్య సృజనాత్మకతను ప్రతిబింబించే అనేక చిత్రాలు ఆయన కుంచె నుంచి వెలువడినవి. ఈ చిత్రాలు అందరికీ కళా సౌందర్యాన్ని అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి.వడ్డాది పాపయ్య తెలుగు చిత్రకళలో ఒక అద్భుతమైన స్ఫూర్తి. ఆయన చిత్రాలు ఎల్లప్పుడూ కళాభిమానులకు స్ఫూర్తిగా నిలుస్తూ, తెలుగు చిత్రకళా రంగానికి సజీవ స్వరూపంగా నిలిచాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

# మనకు విష్ణు సహస్రనామం ఎలా వచ్చింది!



మనకు విష్ణు సహస్రనామం ఎలా వచ్చింది! భీష్మపితామహ విష్ణు సహస్రనామం పలుకుతున్నప్పుడు అందరూ శ్రద్ధగా విన్నారు కృష్ణుడు, ధర్మరాజుతో సహా. కాని ఎవరూ రాసుకోలేదు. మరి మనకెలా అందింది ఈ అద్భుతమైన విష్ణు సహస్రనామం?అది 1940వ సంవత్సరం. శ్రీ శ్రీ శ్రీ మహాపెరియవా కంచి పరమచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారిని ఒక వ్యక్తి ఇంటర్వ్యూ చేయడానికి టేప్ రికార్డర్‌తో వచ్చాడు. ఆ టేప్ రికార్డర్ చూసి స్వామి వారు ఆ వ్యక్తినీ అక్కడున్న వారినందరినీ వుద్దేశించి, "ప్రపంచంలో అతి పురాతన టేప్ రికార్డర్ ఏది" అని అడిగారు. ఎవరూ సమాధానం చెప్పలేక పోయారు. మళ్ళీ స్వామివారు, "విష్ణు సహస్రనామం మనకెలా వచ్చింది?"ఒకరన్నారు, "భీష్ముడందించారన్నారు" స్వామివారు, "భీష్ముడు విష్ణు సహస్రనామం పలుకుతున్నప్పుడు ఎవరు వ్రాసుకున్నారు?"మళ్ళీ నిశబ్దం.స్వామివారు చెప్పడం మొదలుపెట్టారు. భీష్ముడు సహస్రనామాలతో కృష్ణుడిని స్తుతిస్తున్నప్పుడు, అందరూ కృష్ణుడు, పాండవులు, వ్యాస మహర్షితో సహ అత్యంత శ్రద్ధగా వినడం మెదలుపెట్టారు. ఎవరూ వ్రాసుకోలేదు. అప్పుడు యుధిష్టరుడన్నాడు, "ఈ వేయి నామాలని మనమంతా విన్నాము కాని మనమెవరం వ్రాసుకోలేదు. ఇపుడెలా కృష్ణా" అని యుదిష్టరుడిగాడు. "అవును కృష్ణా ఇప్పుడెలా! ఆ సహస్రనామాలు మాకందరికీ కావాలి" అని అందరూ కృష్ణుడిని వేడుకున్నారు. శ్రీ కృష్ణుడన్నాడు. "అది కేవలం సహదేవుడు, వ్యాసుడి వల్లనే అవుతుంది" అని చెప్పాడు. "అదేలా" అని అందరూ అడిగారు. శ్రీ కృష్ణుడు చెప్పాడు, "మనందరిలో సహదేవుడొక్కడే సూత స్పటికం వేసుకున్నాడు. ఈ స్పటికం మహేశ్వర స్వరూపం. దీని ప్రత్యేకతేంటంటే వాతావరణంలోని శబ్ద తరంగాలని గ్రహించి తనలో దాచుకుంటుంది. సహదేవుడు శివుడిని ధ్యానించి ప్రార్థిస్తే ఈ స్పటికంలోని సహస్రనామ శబ్ద తరంగాలని వెనక్కి రప్పించి (రిప్లే) వ్యాస మహర్షితో వ్రాయించమని కృష్ణుడు సలహా ఇచ్చాడు. శ్రీ కృష్ణుడి ఆజ్ఞ మేరకు, ఆ సహస్రనామ శబ్ద తరంగాలు వచ్చిన చోట అనగా భీష్ముడికి అతి సమీపంలో సహదేవుడు, వ్యాసమహర్షి కూర్చుని, ఆ సహస్రనామ శబ్ద తరంగాలు రిప్లే అవుతూంటే వ్యస మహర్షి వ్రాసిపెట్టాడు. ఆ విధంగా మనకు మొట్టమొదటి టేప్ రికర్డర్ శివస్వరూప స్పటికం ద్వార మనకి విష్ణు సహస్రనామం అందిందని మహా స్వామి వారు సెలవిచ్చారు.

**సేనాధిపత్యం రమేష్**

# కాల సర్పదోషం అంటే..



ఒకరోజు బుద్దుడికి ఒక దుప్పటి కొనుగోలు చేస్తున్న ఒక యువకుడు కనిపించాడు. " ఈ దుప్పటి కొన్నాళ్ళకు చినిగిపో తుంది కదా!అప్పుడు దాన్నేం చేస్తావన్నాడు బుద్దుడు." దీన్ని రెండు ముక్కలుగా చింపి అంగవస్త్రంగా వాడుకుంటాను.అన్నాడు ఆ యువకుడు.మరి అవి క్షుడా చినిగిపోతే అన్నాడు బుద్దుడు. ముక్కలుగా చేసి ఇల్లు తుడవడానికి వాడుకుంటాను. అన్నాడు యువకుడు. అది క్షుడా ముక్కలైపోతే అన్నాడు బుద్దుడు.!ఆ ముక్కలన్నింటిని మట్టితో పిసికి బొమ్మలు చేస్తాను.ఆ బొమ్మలు అమ్మగా వచ్చిన డబ్బు తో మరో కొత్త దుప్పటి కొనుక్కుంటాను" అన్నాడు నవ్వుతూ ఆ యువకుడు.ఈ మాటలకు బుద్దుడు సద్వినియోగం చేసుకోవడం అంటే ఇదేమరి అని తన శిష్యులకు చెప్పాడు..మహాదేవుడు శివుడు క్షుడా ఒక సంధర్భంలో అడవుల్ని కొట్టి వేసి జంతువుల్ని చంపివేసేవారికి తాను కఠిన శిక్ష వేస్తానని చెప్పారు. ఈ జగత్తును పాలించే శివుడు క్షుడా జనులకు ఐశ్వర్యము ప్రసాదించే వారైనప్పటికి. పట్టుపీతాంబరాలు ధరించక పులి లేదా ఏనుగు మరణించిన తరువాత లభించే వాటి చర్మం ధరిస్తానని చెప్పారు.బ్రతికిన దాన్ని చంపి దాని చర్మం నేను ధరించనుఅని వారే స్వయంగా ఋషులకు జ్ఞాన సత్సంగం లో చెప్పెవారువిచ్చలవిడిగా వస్తువుల్ని నీటిని ఆహారాన్ని ప్రకృతిని వ్యర్థం చేయడం తనకు ఆగ్రహం తెప్పిస్తుందనీ చెప్పెవారు..!!మన వంతు బాధ్యత గా ప్రకృతిని కాపాడుకోవాలి మితంగా జీవిస్తు పరిమితంగా వస్తువుల్ని వినియెగించుకోవాలి.అలాగే కాలాన్ని క్షుడా సద్వినియోగం చేసుకోవాలి.కాలాన్ని సద్వినియోగం చేయకుండా సోమరితనం నిద్రతో వ్యర్ధపు మాటలతో కాలాన్ని దుర్వినియోగం చేసేవారికి కాలసర్పదోషం తగులుతుందని జ్యోతిషులు అంటారు..అదే కాలసర్ప దోషమంటే కాలసర్ప దోషానికి పరిహారం కేవలం కాలాన్ని దుర్వినియోగం చేయకుండా మంచి పనులు మంచి మాటలు , వారి వారి బాధ్యతల్ని ధర్మం గా నిర్వహించడమే. ధ్యానం, ఆధ్యాత్మిక సాధన చేయడం పరోపకారం పరమ ధర్మంగా భావించడమే ..కాలాన్ని సద్వినియోగం చేయడం.

# జీవితానికి మేలు చేసే సూత్రాలు

వ్యక్తి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవాలి ప్రతి కూలతలను తట్టుకొని నిలబడాలి పనిపై శ్రద్ధ పట్టుదలే పెట్టుబడి కావాలి నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి చేసే పనిలో వచ్చిన ఫలితానికి మీరే బాధ్యత వహించాలి నాయకత్వ గుణాన్ని పెంచుకోవాలి మీ చుట్టూ నిత్యం స్ఫూర్తి నింపే వ్యక్తులు ఉండేలా చూసుకోవాలి తరగని ఉత్సాహంతో పని చేయండి కాలం సంతోషం స్నేహితులు ప్రేమ నమ్మకం ఆరోగ్యం వీటిని కోల్పోకు తిరిగి పొందలేవు జీవితానికి మూలసూత్రాలు చదువు సంస్కారం చదువు తల దించనివ్వదు.

**నేదునూరి కనకయ్య**

# పూజా విధానంతోనూ యోగ



పూజ అనేది కూడా ఒక యోగ పక్రియ. మనసుతో చేసే వ్యాయామం. మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే పక్రియ.దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ పక్రియ.రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి. మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.అదే సమయంలో మూఢ విశ్వాసాలకు దూరం గా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాధ్యత కూడా పెద్దవారిపై ఉంది.....దేవుడంటే ఏంటి? పూజ చేయకపోతే ఏమవుతుంది? అని...చిన్నపిల్లలే కాదు ..నేడు చదువుకున్న పెద్దవాళ్ళు కూడా అడిగే ప్రశ్న ఇది. మనవాళ్లు వెంటనే చెప్పే సమాధానం.. ' అలా మాట్లాడితే కళ్లుపోతాయి' అని .మనకు భవవంతుని గురించి అవగాహన లేనప్పుడు... చెప్పడం చేతగానప్పుడు ... మనం వాడే మాట అదే!. కళ్ల పోగొట్టడానికి దేవుడేం శాడిస్ట్ కాదు గదా !. మనం చెప్పా ల్సిన సమాధానం అది కాదు. తెలియని వారికి అలా చెప్ప డం వల్ల ...వారికి దేవునిపై మనసు విరిగే ప్రమాదం ఉందని గ్రహించాలి.

# దీపావళి పండుగ పేరుతో క్రాకర్స్ షాపు యజమానుల ఆర్థిక దోపిడీని అరికట్టండి

## జననివాసాలు, స్కూలు, హాస్పిటల్ ప్రధాన రహదారి దగ్గరలో క్రాకర్స్ షాపులకు అనుమతి ఇవ్వరాదు

## నిబంధనలు పాటించని యజమాని లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలి

**బేతంచెర్ల, అక్టోబర్ 28 (ఆంధ్రపత్రిక) :** అఖిల భారత విద్యార్థి-యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు సామాన్య పేద మధ్యతరగతి ప్రజలను దీపావళి పండుగకు దూరం చేయకుండా క్రాకర్స్ ధరలను అదుపులో ఉంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ యన్న ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ మారుతి లకు ఫిర్యాదు చేసి అనంతరం మాట్లాడుత బేతంచర్ల పట్టణంలో దీపావళి పండుగ పేరుతో క్రాకర్స్ షాపు యజమానులు జననివాసాల స్కూలు హాస్పిటల్ ప్రధాన రహదారి దగ్గరలో ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా కనీస మౌలిక వసతులు అత్యవసర సేవలు అందుబాటులో లేకుండా సామాన్య మధ్య తరగతి ప్రజలు కనీసం పర్వదినాన్ని నిర్వహించుకోకుండగా షాపు యజమానులు అందరూ కుమ్మక్కై సిండికేట్ గా ఏర్పడి క్రాకర్స్ ధరలను విపరీతంగా పెంచేసి తాము నిర్ణయించిందే రేటు తాము చేసేదే వ్యాపారం మమ్మల్ని ఎవరు ప్రశ్నించకూడదు అనే పద్ధతిలో వ్యాపారం నిర్వహిస్తూ పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు పండుగను దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సంవత్సరమైనా అధికారులు ముందస్తుగా స్పందించి క్రాకర్స్ షాపు యజమానులకు చట్టపరమైన నిబంధనలు అమలు చేసి ధరల పట్టిక ఏర్పాటు చేసి ధరలను నియంత్రణకు అధికారుల పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో



ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు అనిల్ తరుణ్ మహమ్మద్ రోహిత్ బాలాజీ శరత్ వహీద్ జస్వంత్ చరణ్ రాజ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని

# మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

**వృత్తి నైపుణ్యతను పెంపొందించుకు నేందుకు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి**

**స్టేషన్ల ఎస్.ఐ లు, రైటర్లు, కంప్యూటర్ ఆపరేటర్‌ల శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ దిశానిర్దేశం**

కడప అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వృత్తి జీవితంలో దైనందిన విధులను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో స్టేషన్ల ఎస్.ఐ లు, రైటర్లు, కంప్యూటర్ ఆపరేటర్ ల శిక్షణా కార్యక్రమానికి జిల్లా ఎస్.పి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ ఉన్నతాధికారులకు వారు కోరిన సమాచారాన్ని నాణ్యత, ఖచ్చితత్వంతో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'కు వచ్చే ఫిర్యాదులు, ఇతర ఫిర్యాదులను విచారించి ఇచ్చే నివేదికలు, ఉన్నతాధికారులు ఇచ్చే మెమో లకు ప్రత్యుత్తరాలు నిర్దిష్ట ప్రమాణాల మేరకు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారీ డి.ఎస్.ఆర్ లో ఏ ఏ వివరాలు పొందుపరచాలో సిబ్బందికి జిల్లా ఎస్.పి సూచనలు చేశారు. కృత్రిమ మేధను వినియోగించుకుని అతి తక్కువ సమయంలో నాణ్యతతో కూడిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు ఎలా అందించాలో జిల్లా ఎస్.పి సిబ్బందికి ఉదాహరణలతో వివరించారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి.భాస్కర్ రెడ్డి, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, ఫ్యాక్షన్ జోన్ సి.ఐ పుల్లయ్య, డి.టి.ఆర్.బి సి.ఐ మహమ్మద్ బాబా, చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు, జిల్లాలోని స్టేషన్ల ఎస్.ఐ లు, రైటర్లు, కంప్యూటర్ ఆపరేటర్ లు, ఐ.టి కోర్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు భూముల సాధన కోసం సిద్ధం కండి...!

## సిపిఐజిల్లా కార్యదర్శి గాలి చంద్ర

కడప అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక): కడప జిల్లాలోని దళితులు, వ్యవసాయ కూలీలు, గిరిజను ల ఇళ్ల స్థలాలు, భూముల సాధన కోసం ఉద్యమించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న దళితులకు వ్యవసాయ కూలీలకు, గిరిజనలు రెండు ఎకరాల సాగు నీకోసం ప్రజా సంఘాలు ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బి కే ఎం యు) దళిత హక్కుల పోరాట సమితి ( డిహెచ్పిఎస్) ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య (ఏపీజీస్) సంయుక్త సంఘాల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.వీరశేఖర్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనమాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వ్యవసాయ కూలీలు దళితులకు గిరిజనులకు సాగు చేసుకోవడానికి ఒక్క ఎకరం భూమి కూడా లేదని సంవత్సర తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ భూములు లేవని చెబుతున్నారని భూములు ఉన్న దగ్గరమాత్రం డబ్బు,అధికారం ఉపయోగించుకుని బినామీ పేర్లతో వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని ఎస్టేట్స్ కట్టుకుంటున్నారు కుటుంబాలు పెరుగుతున్న ఎప్పుడో తాతలు పెద్దలు సంపాదించిన భూములే ఉన్నాయన్నారు గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అసైన్మెంట్ కమిటీ జరగకుండానే భూముల పందారం జరిగిందని అది సరిపోదు అన్నట్లు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకువచ్చి దళితుల పేదల భూములను కొల్లగొట్టారని చూసారని ఈ ప్రభుత్వం కొంతకాలం హోల్డ్ లో పెట్టాలని చెబుతుందని ఏ ప్రభుత్వాలు మారిన ల్యాండు శాండు మైనింగ్ వాటిలో ఒకటే విధానం అవలంబిస్తాయి అందుకే పేదవాడికి మూడు సెంట్ల ఇంటి స్థలం మూడు ఎకరాల ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి ఈ మూడు సంఘాలు కలిసి మళ్లీ దరఖాస్తులు పెట్టించి ఆర్డీవో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో దళిత కుల పోరాట సమితి జిల్లా




అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మానియేల్ , మునయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పగడ పూల మల్లికార్జున గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మం శంకర్ నాయక్ తప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కడప ఉక్కు కర్మాగార నిర్మాణం కొరకు రాష్ట్రపతి చేసిన సంతకం ఏమైంది?

## డివైఎఫ్ఐ నాయకులు జి.చంద్రశేఖర్, వై.రాము, జి.రామన్న

కడప అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక): కడప స్థానిక బాలాజీ నగర్ లోని ఎస్.వి.ఇంజనీరింగ్ కాలేజ్ మీటింగ్ హాల్ నందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, (డివైఎఫ్ఐ) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడప నగరంలో జరుగుతున్న అక్టోబర్ 29, 30, "రాష్ట్ర కమిటీ సమావేశాల" సందర్భంగా, మొదటి రోజున "రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 అమలు - పాలకుల పనితీరు" అనే అంశంపై డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్ అధ్యక్షతన "సెమినార్" నిర్వహించారు. ఈ సెమినార్ ఉద్దేశించి మాజీ యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు జి.చంద్రశేఖర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ... 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని, 1955లో వచ్చిన విశాలాంధ్ర ఉద్యమం ప్రభావంతో 1956 నాటి పెద్దమనుషుల ఒప్పందం ద్వారా కోస్తా, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాన్ని కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. పెద్ద మనుషుల ఒప్పందం సక్రమంగా అమలు కోసం 1969లో తెలంగాణలో, 1972లో ఆంధ్రాలో ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం యువతను రెచ్చగొట్టారని గుర్తు చేశారు. కేంద్రంలోని నాటి ప్రభుత్వం 1973 లో 33వ రాజ్యాంగ సవరణ ద్వారా "ఆరు సూత్రాల పథకాన్ని" అమలు చేసి "జోనల్ వ్యవస్థకు పునాది వేసింది" అన్నారు. 2021 ఏప్రిల్ 27న టి.ఆర్.ఎస్. ఏర్పాటు చేసి కె.సి.ఆర్. తన అస్తిత్వ స్వప్రయోజనాల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేశారన్నారు. 2009 డిసెంబర్ 9న అప్పటి కేంద్ర మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని ప్రకటించారని తెలిపారు. 2010 ఫిబ్రవరి 3న కేంద్ర ప్రభుత్వం "శ్రీకృష్ణ కమిటీ" నియమించిందని, తన నివేదికలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సూచనలు చేసిందని, 2013 జూలై 30న కేంద్ర మంత్రివర్గం బిల్లు ఆమోదించి శాసనసభ ఆమోదానికి పంపిందన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండళ్ళూ తిరస్కరించినప్పటికీ, బిల్లు చెల్లు బాటూ అవుతుందని నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ అప్రజాస్వామిక పద్ధతిలో, రాజ్యాంగ విలువలు పాటించకుండా ప్రకటించిందనారు. నాటి ప్రతిపక్ష బిజెపి మేము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా 15 సంవత్సరాలు ఇస్తామని నాటి ప్రధాన ప్రతిపక్ష బిజెపి పార్లమెంటరీ పక్ష నాయకులు నరేంద్ర మోడీ, అమిత్ షా, వెంకయ్య నాయుడులు పార్లమెంటు సాక్షిగా ప్రకటన చేశారని, పార్లమెంట్ మీట్స్ లో నమోదు అయిందని వారు గుర్తు చేశారు. నాటి పాలక కాంగ్రెస్ ప్రతిపక్ష బిజెపి ఆమోదంతో 2014 మార్చి 1న రాష్ట్రపతి సంతకం చేయడంతో, అది చట్టంగా మారిందన్నారు. గడిచిన 15 సంవత్సరాలుగా అధికారులు ఉన్న బిజెపి ఇచ్చిన "ప్రత్యేక హోదా హామీ" మాట మరచి పరిపాలిస్తుందని విమర్శించారు. పార్లమెంటులో రాష్ట్ర పునర్విభజన చట్టం షెడ్యూల్ 13 లో కేంద్ర ప్రభుత్వ ఉక్కు కర్మాకారాల నిర్మాణ సంస్థ "సేల్" ఆధ్వర్యంలో కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం కై రాష్ట్రపతి చేసిన సంతకం ఏమైందో, దేశంలో అత్యున్నత పరిపాలన సభ పార్లమెంటు ఆమోదం ఎక్కడికి పోయిందో కేంద్రంలో మూడో దఫా అధికారంలో ఉండటానికి వచ్చిన బిజెపి,




ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కడప ఉక్కు కర్మాగారం ముగ్గురు ముఖ్యమంత్రులు, నాలుగు సార్లు శంకుస్థాపనలు చేసిన ఘనత దక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో స్టీల్ కార్పొరేషన్ అథారిటీ ఏర్పాటు చేసి పట్టించుకోలేదని, జగన్మోహన్ రెడ్డి లిబర్టీ అనే డిఫాల్ట్ కంపెనీ ఒకమారు, ఆర్థిక నేరస్తుడైన జంధాలకు మరొక మారు జగన్మోహన్ రెడ్డి ఇచ్చి శంకుస్థాపనలు చేసి వదిలేసారన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు రాష్ట్ర, జిల్లా ప్రజలను చిత్తశుద్ధి లేని శంకుస్థాపనలు చేశారని, ప్రజలు మభ్యపెట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ఎం.పీ. సీట్లపై ఆధారపడి నిలబడి ఉందని, టిడిపి, జనసేన, బిజెపి, సంకీర్ణ ఎన్.డి.ఏ. గవర్నమెంట్ గా చెప్పుకుంటూ రాష్ట్రంలో పరిపాలిస్తున్న చంద్రబాబు నాయుడు వెంటనే కడప ఉక్కు కర్మాగారం కేంద్ర ఉక్కు గనుల శాఖ సేల్ ఆధ్వర్యంలో నిర్మించడానికి ఒప్పుకోకపోతే, తన మద్దతు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, రాష్ట్ర కమిటీ సభ్యులు హర్ష, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డేవిడ్, తులసి, నరసింహులు, ఆంజనేయులు, సురేంద్ర, యువతి యువకులు సుమారు 200 మంది పాల్గొన్నారు.

# బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించాలి

బద్వేలు అక్టోబర్29 (ఆంధ్రపత్రిక):నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు నివారించాలని వాటిపై నేటి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బద్వేల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి కోరారు. మంగళవారం అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షుడు ముండ్లపాటి పిచ్చయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దళిత వేదిక అధ్యక్షులు రెడ్డయ్య అధ్యక్షులుగా బత్తలకూరి కేశవయ్య, దళిత సీనియర్ నాయకులు బండి జకరయ్య, నారాయణ పాల్గొన్నారు. అధ్యాపకులు మూర సుధాకర్ మాట్లాడుతూ నేటి బాలలు చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఎనిమిది తొమ్మిది తరగతుల విద్యార్థిని విద్యార్థులు చదివే ధ్యేయంగా పెట్టుకొని చదివి మంచి మార్కులు సంపాదించాలని ఆ విధంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకోనే విధంగా విద్యార్థులు ప్రవర్తించాలని వాళ్ళు ప్రసంగించారు. సమాజంలో బాలికల పట్ల జరిగే అత్యాచారాలను నివారించుటకు తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల కృషి ఉందని వారిద్దరూ కృషి ఫలితమే నేటి బాలలే రేపటి పౌరులుగా తయారు కావాలని, వ్యసనాలకు దూరంగా ఉండి మంచి పౌరులుగా తయారై విద్యనభ్యసించి మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మంచి సంబోధన వాక్యాలు వినిపించడం జరిగింది.

# ప్రాజెక్టు డైరెక్టర్ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

## సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నేత మావులూరి విశ్వనాథ్

**రాయచోటి అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక):** రాయచోటి గ్రహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వల్లపు సాంబశివ అవినీతి అక్రమాల పై విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు. స్థానిక సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు వల్లపు సాంబశివ ఆయన కింది స్థాయిలో పనిచేసే అటెండర్లు కంప్యూటర్ ఆపరేటర్లు వర్క్ ఇన్స్పెక్టర్ ల నుండి ఆయన కుటుంబసభ్యుల. అకౌంట్ లల్లో పోన్ ఫే ద్వారా లక్షలు రూపాయలు వేయించుకుంటున్నారన్నారు అంతే కాకుండా రెండు సంవత్సరాల నుండి ఆయన కారును అద్దెకు తీసుకోకుండానే. ప్రతి నెల 40వేల రుపాయీలు నకిలీ ఓచర్లు పెట్టి తీసుకుంటున్నారని ఆరోపించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రుహ నిర్మాణ సంస్థ. ప్రధాన కార్యాలయం విజయవాడ నుండి ప్రతి మూడు. నెలలకు ఒకసారి అక్షరాల ఒక లక్షా ఇరవై వేల రూపాయలు. అన్నమయ్య జిల్లా గ్రుహ నిర్మాణ సంస్థకు ఖర్చులకు వస్తుందన్నారు అయితే ఆ డబ్బులు కూడా ఆయన దొంగ ఓచర్లు పెట్టి తీసుకుంటున్నారని చెప్పారు వీటి అన్నిటి పైన ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఆయనపై చర్యలు తీసుకోక పోతే సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలు ముమ్మరం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు పూసపాటి రమణ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# చెన్నవరంలో పొలం పిలుస్తుంది

**బద్వేలు, అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక):** మంగళవారం బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం లోని రాచాయపేట రైతు సేవా కేంద్రం పరిధిలోని చెన్నవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వరి పొలంలో కాండం తొలుచు పురుగు,ఉల్లికోడు గమనించడం జరిగింది.



నివారణకు పిప్రోనీల్ గుళికలు ఎకరాకు 8 కిలోలు వాడాలి అని సూచించడం అలాగే పెడ,మూత్రం,బెల్లం, పప్పు దినుసుల పిండి, బెల్లం పుట్ట మన్ను ఉపయోగించి ద్రవ జీవామృతం తయారు చేయడం జరిగింది.. రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు పూసిన పసుపు తెలుపు నీలం పల్లాలు, కాండం తొలుచు పురుగు రెక్కల పురుగు నివారణకు లింగాకర్శక బుట్టలు ఎకరాకు కనీసం 8 బుట్టలు అమర్చడం చేయాలి.పొలం గట్ల మీద కూరగాయలు చేండుమల్లి పులు సాగు చేయాలి. బీడు భూములను సాగులోకి తీసుకు రావడం తప్పని సరి రైతులకు అన్ని రకాల సేవలు రైతు భరోసా కేంద్రంలో పొందాలి.రసాయనిక ఎరువులు అందు బాటులో ఉన్నవి అని తెలిపారు.రబీలో నువ్వులు పంట సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారని గమనించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఓబులేసు,సుబ్బయ్య, సుధా రాణి, సునంద రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు మజ్జరీ సుబ్బయ్య వెలుగు సీసీ సుదర్శన్ పాల్గొన్నారని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు తెలిపారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

## డీఎస్పీ రాజేంద్రప్రసాద్

**మైదుకూరు అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక):** విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ కొని యాడారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని పోలీసులు నిర్వహించారు. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని అనేకమంది పోలీసులు



,ప్రజలు రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ రక్తాన్ని దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం లాంటి దాని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రక్తాన్ని ఇవ్వడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవుతామన్నారు. సకాలంలో రక్తమందకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజం కోసం దేశం కోసం రేపటి భావితరాల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామన్నారు.మెరుగైన సమాజం కోసం పాటుపడినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీసులు ,ప్రజలకు ,డాక్టర్లకు ,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 100 మందికి డయాలసిస్

## వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం

## ఆసుపత్రిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక): వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి గ్రామప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయ చోటి ఏరియా ఆసుపత్రి నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో డయాలసిస్ బాధితుల సమస్యను దృష్టిలో ఉంచుకొని రాయచోటి ఏరియా ఆసుపత్రి నందు ప్రతిరోజు 100 మందికి డయాలసిస్ చేయడానికి నూతన డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.గతంలో డయాలసిస్ చేయించుకోవాలంటే తిరుపతి, చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేవారని నేడు మన ఏరియా ఆసుపత్రిలోనే డయాలసిస్ రోగులకు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మందికి మాత్రమే డయాలసిస్ చేసే సామర్థ్యం ఉండేదని డయాలసిస్ బాధితుల సౌకర్యార్థం 60 నుంచి 100 మందికి డయాలసిస్ చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ప్రభుత్వం వైద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తూ పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు.మనం తినే కల్తీ ఆహారం వల్ల అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు జనరల్ చెకప్ చేయించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి 14 మండలాలకు మధ్యలో ఉందని దీంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చాలావరకు పేదవాళ్లు వస్తుంటారని వారిని ఆప్యాయతతో స్నేహపూర్వకంగా పలకరించి వైద్య సేవలందించాలన్నారు. మందుల కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రాబోయే ఆరు మాసాలలో ఆసుపత్రి లోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రి ప్రతిరోజు ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారు, హాస్పిటల్ లో రోజుకు ఎన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు, అత్యవసర సమయాలలో ఎవరెవరు పనిచేస్తున్నారు, ఏ సమయం నుండి వైద్య సర్వీసులు అందిస్తున్నారు,వైద్య పరికరాల కొరత ఏమైనా ఉందా తదితర అంశాల పై మంత్రి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో రోగులకు త్రాగునీరు అందుబాటులో ఉంచి ఎప్పటికప్పుడు టాయిలెట్లు శుభ్రపరుస్తూ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆస్పత్రిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్, డాక్టర్లు నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ క్లీన్ ఆంధ్రప్రదేశ్‌పై అవగాహన కల్పించాలి

## మునిసిపల్ కమిషనర్

**హిందూపురం, అక్టోబర్ 29 ( ఆంధ్ర పత్రిక ) :**రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నైపుణ్య గణన కార్యక్రమం మార్గదర్శ కాల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్నా ఎన్యూమరేటర్లకు కమిషనర్ తన చాంబర్ లో శిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ పురపాలక సంఘ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాలలో 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల వారి వివరాలను సేకరించడంతో పాటు వారి ఆసక్తికి అనుగుణంగా ఎటువంటి ఉద్యోగం, శిక్షణ, స్వయం ఉపాధి, సొంత వ్యాపారం అవసరమా అనే కోణంలో విచారించి వారి యొక్క అవసరాలు, ఆశయాలు పూర్తిగా ప్రతిబింబించే విధంగా ప్రశ్నావళిని నింపాలన్నారు. 8 సెక్టార్లలో 85 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి వివరాలతో నింపడం జరుగుతుందన్నారు. తదుపరి వారి యొక్క ఆదాయం, జీవనోపాదులు పెంపుదలకు వారి ఆసక్తికి అనుగుణంగా ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, వనరులు, వాటి ద్వారా స్థానికంగా లభించే ఉపాధి అంశాలను క్రోడీకరించి అందుకు అనువైన అవకాశాలు కల్పనకు ప్రభుత్వ పరంగా చర్యలు చేపడతారన్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబంధించిన మ్యాపింగ్ ను పూర్తి చేయకుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. నవంబర్ మొదటి వారం నుండి నైపుణ్య గణన ప్రక్రియ ఆరంభ మవుతుందన్నారు. సచివాలయాలు, స్కిల్ డెవల్మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది నైపుణ్య గణన కార్యక్రమంలో పాలుపంచుకుంటారన్నారుకార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం నైపుణ్య గణన ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ప్రతి పాలిటెక్నిక్,



ఐటీఐ పాసైన ప్రతి ఒక్కరు సంస్థ నుంచి బయటకు వచ్చిన వెంటనే వారికి ఉపాధి అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదన్నారు. ఇందులో నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందిగా సర్వే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈలు, ఎఈతో పాటు సచివాలయ సెక్రెటరీలు పాల్గోన్నారు.

# చదువు కొని మంచి జీవితాన్ని అనుభావించాలి..!

## ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్

కడప అక్టోబర్ 29(ఆంధ్రపత్రిక): జిల్లాలో ఉల్లాస్ పథకం ద్వారా నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని, ఉల్లాస్ పథకం కార్యక్రమంను విజయవంతం చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితిసింగ్ అన్నారు.మంగళవారం స్థానిక జడ్పి కార్యాలయ ఆవరణ లోని డిపిఆర్ సి మీటింగ్ హాల్ నందు వయోజన విద్యా శాఖ, డిడి ఎం.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఉల్లాస్ పథకం కార్యక్రమంపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో100%అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు.15 ఏళ్లు, అంత కంటే ఎక్కువ వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువు కొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించ డమే ఉల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరా స్యులను గుర్తించడానికి జిల్లాలో 23,170 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకు న్నామని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి ఆయాలు, హెల్పర్స్, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్ మన్ లు,తదితరులపై దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు.ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల నవంబర్ 5వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య,నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక,డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబ డతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ, ఐసిడిఎస్ పిడీలు ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మి, వయోజన విద్యా శాఖ డిడి ఎం వి. సుబ్బారెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం లు అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ) ఉల్లాస్ పథకం



కార్యక్రమం విజయవంతానికి తమ శాఖల సమన్వాయం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని, ఉల్లాస్ పథకం పై ప్రసంగించారు. అలాగే శిక్షణా తరగతిని సెర్ఫ్ నుండి వచ్చిన ఆంజనేయులు, రెడ్డయ్య లు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివోలు, వయోజన విద్యా సిబ్బంది, ఏపీఎంఎస్ లు, ఐ సిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



హిందూపురం, అక్టోబర్ 29 ( ఆంధ్ర పత్రిక ) :హిందూపురం రూరల్ పరిధిలోని వెంకటాపురం, కారుడిపల్లిలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వాల్మీకులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అదేవిదంగా మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులను పుర వీధుల గుండా మోసి వాల్మీకి దేవాలయంలో మొక్కులను సమర్పించుకున్నారు.ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహనీయులు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షిగా ఆది కవిగా, రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయినవాల్మీకి మహర్షి అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బేవనహళ్లి ఆనంద్, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, బాబు, రమేష్, నాగరాజు, నాగన్న, మురళి, ప్రసన్నతో పాటు పెద్ద ఎత్తున వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



గూడూరు ,అక్టోబర్ 29 ( ఆంధ్ర పత్రిక ) :రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణం లోని. సాయి ఎన్ క్లేవ్ నందు పలు రకముల యాభై మొక్కలను నాటడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ రోటరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, సీనియర్ ఆడిటర్ శ్రీకంటి రామ్మోహన్ రావు , పి.ఎం రావు ,.కృష్ణం రాజు ,. వాసు . బాల సుబ్రహ్మణ్యం , బాలరామి రెడ్డి ,. గోగుల వెంకట కృష్ణా రెడ్డి , నాగులు , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే కఠిన చర్యలు



గూడూరు ,అక్టోబర్ 29 ( ఆంధ్ర పత్రిక ) : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు తెలిపారు . గూడూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గూడూరు రోడ్డు రవాణా సంస్థ అధికారులు వాహనాలు తనిఖీలు కార్యక్రమం నిర్వహించారు .గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రోడ్డు రవాణా సంస్థ అధికారులు వాహనాలను తనిఖీ చేసి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేయడంతో పాటు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా చలానాలు విధించారు . ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేకంగా డ్రైవింగ్ లైసెన్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు . వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు .

# విద్యార్థులు చిన్నతనం నుండే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి



గూడూరు ,అక్టోబర్ 29 ( ఆంధ్ర పత్రిక ) :సమాజంలో మూఢనమ్మకాలను పారదోలేందుకు చిన్నతనం నుండి సైన్స్ పై అవగాహన పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం సైన్స్ చెకు ముకి పోటీలు నిర్వహిస్తుందని గూడూరు జెవివి నిర్వాహకులు వేగూరు రాజేంద్ర వెల్లడించారు .గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ చెకు ముకి పోటీ మండల స్థాయి పరీక్షల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు జె.వి .వి సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వేగూరు రాజేంద్ర మాట్లాడుతూ సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇంకా మూఢనమ్మకాలు పూర్తిస్థాయిలో పోలేదని చిత్తూరు జిల్లాలో మూఢనమ్మకంతో చనిపోయిన వారు బ్రతికి వస్తారని తల్లిదండ్రులు తమ ఇద్దరు బిడ్డలను చంపేశారని గుర్తు చేశారు. చిన్నతనం నుండి సైన్స్ పై అవగాహన పెంపొందించేందుకు జె.వి.వి ప్రతి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుందని నవంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో గూడూరు విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నారాయణ ,నాగరాజు ,సుమన్ రెడ్డి ,శ్రీనివాసాచారి ,చెంచు నారాయణ ,గోపి తదితరులు పాల్గొన్నారు .

# పది పరీక్షలు తెలుగు మాధ్యమంలో నిర్వహించాలి

## తెలుగు భాషా వికాస ఉద్యమ జిల్లా అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగ పెంట హనుమంతరావు



**బద్వేలు అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను తెలుగు మాధ్యమంలోని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా వికాస ఉద్యమ జిల్లా అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. మంగళవారం గానుగపెంట హనుమంతరావు విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఆంగ్లమాధ్యమం అమలు చేయాలంటూ ఉత్తర్వులించిందని, ఫలితంగా ఒకటి నుండి ఆరు తరగతులలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేసిందన్నారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులలో అస్పష్టత ఏర్పడి అయోమయం నెలకొందన్నారు. దీనిపై పాఠశాల విద్యాశాఖ తక్షణం స్పందించి సందేహ నివృత్తి చేస్తూ ఉత్తర్వులివ్వాలని ఆయన కోరారు. కొన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యము, మరికొన్ని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో పరీక్షలు నిర్వహించడంతో, విద్యార్థుల్లో సందిగ్ధత ఏర్పడిందన్నారు. ఆంగ్ల ,తెలుగు మాధ్యమాలలో, రెండింటిలో పరీక్షలు ఎలా నిర్వహిస్తారని హనుమంతరావు ప్రశ్నించారు.

**అధికార భాషా సంఘాన్ని తక్షణం ప్రకటించాలి**

కేవలం 20% కూడా అమలు కాని తెలుగు భాష అభివృద్ధికి, తక్షణం ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘాన్ని నియమించి, మాతృభాషకు పట్టం కట్టాలని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ ,డాక్టర్ గానుగపెంట హనుమంతరావు కోరారు. అధికార భాషా సంఘానికి తగినన్ని నిధులు ఇచ్చి, అధికారాలు ఇవ్వాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరుతూ హనుమంతరావు లేఖలు వ్రాశారు.

# బీటెక్ రవిని కలిసిన జనసేన సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్



**పులివెందుల అక్టోబర్ 29 (ఆంధ్రపత్రిక):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మంగళవారం వేంపల్లికి రావడం జరిగింది ఇందులో భాగంగా పులివెందుల నియోజక వర్గం జనసేన పార్టీ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ కలిసి వేంపల్లి మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వేంపల్లి పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్లు, మురుగు కాలవలు ఎప్పటికీ పూర్తి అవుతాయని అడగడం జరిగింది.త్వరగా పూర్తి చేస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. వీటితో పాటు ఆర్టీసీ బస్టాండ్ పనులు చాలా లేటుగా జరుగుతున్నాయని చెప్పారు.ఈ సమస్యలన్నీ పార్టీ ఇన్చార్జి బీటెక్ రవి దృష్టికి డాక్టర్ దాసరి రవిశంకర్ తీసుకెల్లడం జరిగింది. ఆయన సమస్యలు విని ఈ పనులన్నీ త్వరగా పూర్తిచేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు

# రక్తదానంతో ఎన్నో జీవితాలకు వెలుగులు



హిందూపురం, అక్టోబర్ 29 ( ఆంధ్ర పత్రిక ) రక్తదానంతో ఎన్నో జీవితాలకు వెలుగులు నింపిన వారవుతామని హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్ తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు డిఎస్పి ఆధ్వర్యంలో మంగళ వారం ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో పోలీస్ సిబ్బందితో కలిసి యువత 41 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని సమీక్షించి పోలీసు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలు ఎంతో హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, డాక్టర్లు, పోలీస్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

## డీఎస్పీ రాజేంద్రప్రసాద్

**పోలీసు అమరుల వారోత్సవాల్లో భాగంగా మైదుకూరులో మెగా రక్తదాన శిబిరం**



**మైదుకూరు అక్టోబర్ 29 ఆంధ్రపత్రిక):** విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మర ణీయమని మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ కొనియాడారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరిం చుకొని కడప ఎస్.పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని పోలీసులు నిర్వహించారు. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని అనేకమంది పోలీసులు ,ప్రజలు రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ రక్తాన్ని దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం లాంటి దాని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రక్తాన్ని ఇవ్వడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవుతామన్నారు. సకాలంలో రక్తమందకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజం కోసం దేశం కోసం రేపటి భావితరాల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని,గడుపుతున్నామన్నారు. మెరుగైన సమాజం కోసం పాటుపడి పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీసులు ,ప్రజలకు ,డాక్టర్లకు ,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే డివిజనల్ మెంబర్‌గా మిశ్రీమాల్



**హిందూపురం, అక్టోబర్ 29 ( ఆంధ్ర పత్రిక ) :** పట్టణానికి చెందిన వ్యాపారి రమావత్ మిశ్రీమాల్ ను రైల్వే డివిజనల్ మెంబర్ గా నియమిస్తూ రైల్వే శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రైల్వే సమస్యలపై అవగాహన ఉన్న మిశ్రీమాల్ ను సౌత్ వెస్ట్రన్ రైల్వే బెంగళూరు డివిజన్ సభ్యుడిగా నియ మించడంతో హిందూపురం ప్రాంత ప్రజలకు కాస్త ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నారు. ప్రధానంగా హిందూపురం రైల్వే స్టేషన్ పరిధిలో ఎదురవుతున్న సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తారని భావి స్తున్నారు. స్వతహాగా వ్యాపారి కావడం, రైల్వే రాకపోకలు రైల్వేస్టేషన్లో ప్రయాణికులు ఎదుర్కొనే ఇబ్బందులు ఇతరత్రా వాటిపై పూర్తి అవగాహన అనుభవం ఉన్న మిశ్రీమాల్ లాంటి వ్యక్తులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారని ఆశిస్తున్నారు. ఆయన రైల్వే సభ్యుడిగా ఎన్నిక కావడానికి హిందూపురం చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఆయన మరిన్ని పదవులు రాణించాలని ఆకాంక్షించారు.

# రైతులు పంటల బీమా ప్రీమియం చేసుకోండి

## మండల వ్యవసాయధికారి వెంకటరమణాచారి



**అమడగూరు, అక్టోబర్,29.(ఆంధ్రపత్రిక):** రబీ సీజన్ వరి,వేరుశెనగ,టమాట పంటలకు సంబంధించి రబీ,2024-25 సంవత్సరానికి మండల రైతులు పంటల బీమా ప్రీమియం చేయించుకోవాలని మంగళవారం మండల వ్యవసాయధికారి వెంకటరమణాచారి తెలిపారు. వరికి డిసెంబర్ నెల ఆఖరిలోపు,వేరుశెనగ,టమాట పంటలకు డిసెంబరు 15 లోపు నమోదు చేసుకో వాలన్నారు. రబీ నుంచి 2019 ముందునాటి పంటలబీమా విధానమే అమలులో ఉందని ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా (పిఎమ్ఎఫ్ బివై) సవరించిన వాతావరణ ఆధారిత భీమా విధానంగా రైతులు పంటల వారీగా నిర్ణయించిన ప్రీమియంను రైతులే చెల్లించాల్సి ఉంటుం దన్నారు.వరికి ఎకరాకు 630 రూపాయలు,వేరుశెనగకు 480,టమాట పంటకు ఎకరాకు 1600 రూపాయల ప్రీమియం రైతులే చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఆయా మీసేవ కేంద్రాలు,సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన పతి రాజు



**చౌడేపల్లి,అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడును, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ రాజు ( పతి రాజు ) కలిశారు. బెంగళూరులోని తాజ్ హోటల్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు తెలుగుదేశం నేత శ్రీరామ్ చిన్నబాబు ఉన్నారు.

## దాత సహకారంతో వాడుకులోకి ఆర్టీసీ మరుగుదొడ్లు

**చౌడేపల్లి,అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** దాత సహకారంతో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగుదొడ్ల వాడుకలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. పలమనేరు మార్గంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కొంతకాలంగా మరుగుదొడ్ల సమస్య ఉంది. ముఖ్యంగా మహిళలు పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇటీవల పలమనేరు డిపో ఆర్టీసీ అధికారులు స్పందించి. ఆర్టీసీ బస్టాండ్ ను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే మరుగుదొడ్లను వాడుకులోకి తేవాలని ప్రయాణికులు కోరగా. పట్టణానికి చెందిన జనసేన నాయకుడు గందోడి చరణ్ రాయల్, తన సొంత నిధులతో ఆర్టీసీ బస్టాండులో ఉన్న మరుగుదొడ్లను వాడుకునేందుకు చర్యలు తీసుకున్నారు. పొదల మాటున ఉన్న మరుగుదొడ్లను జెసిబి సాయంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్ నందు బోరు మోటరు విద్యుత్ సౌకర్యం ఉంది. ఆర్టీసీ అధికారులు మరుగుదొడ్లను వాడకలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేనట్లయితే తనవంతుగా నూతన మరుగుదొడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని గందోడి చరణ్ రాయల్ తెలిపారు.



## కొండమ్మ దేవతకు పూజలు చేసిన టిడిపి నాయకులు

**బంగారుపాళ్యం, అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం బండ్లదొడ్డి సమీపంలోని అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ కొండమ్మ తల్లి దేవాలయంలో ఎన్నికల ప్రచార సమయంలో స్థానిక ఎమ్మెల్యే అయిన మురళీమోహన్ ఈ దేవాలయంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా మురళీమోహన్ మంచి మెజారిటీతో గెలవాలని ఆ రోజు కోరుకున్న కోరిక నెరవేరింది. అందుకు గాను ఎమ్మెల్యే మురళీమోహన్, మండల అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ నాయుడు,మండల నాయకులు సమక్షంలో పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బాలకృష్ణ నాయుడు,మాజీ సింగల్ విండో చైర్మన్ ఎం నాగరాజు నాయుడు,బీసీ నాయకుడు రమేష్,బూత్ ఇంచార్జ్ రమేష్,పురుషోత్తం, పరంధామ నాయుడు, గోపి, త్రిలోకనాదం, ఢిల్లీ, మోహన్ నాయుడు,టి ఎన్ టి యు సి అధ్యక్షుడు కొండేటి శివ,మాజీ వైస్ ఎంపీపీ సుబ్రమణ్యంనాయుడు, తుంబపాళ్యం గురుస్వామి యాదవ్,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## సోమలలో ఎస్.సి,ఎస్ టి మానిటరింగ్ సమావేశం

**సోమల,అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** సోమల మండలం సోమల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో తహసీల్దార్,నాగరాజు ,ఎం.పి.పి. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మండల ఎస్.సి.ఎస్.టి మానిటరింగ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద రామనాథం మాట్లాడుతూ మండల పరిదిలో గల దళిత వాడ ల కు స్మశాన వాటిక లు,అలాగే అంబేద్కర్ భవనాల,విగ్రహ ప్రతిష్ట కొరకు స్థలం ల మంజూరు చేయాలని అధికారులను కమిటీ సమావేశంలో కోరారు. ఈ సమావేశం కార్యాచరణ ప్రణాళిక ను మండల స్థాయి అధికారులైన విద్యుత్ శాఖ, యునియన్ బ్యాంక్ ,సప్తగిరి బ్యాంక్ ,పశు సంవర్ధక శాఖ అధికారులకు హాజరు కాలేదు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మంద రామనాథం మాట్లాడుతూ మా ఎస్.టి.ఎస్.టి మానిటరింగ్ సమావేశం కు రాక పోవడం తో మా కు ఆశాఖ ల లో ఉన్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా తెలుస్తుందని సమావేశం లో ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీఓ.దినకర్ మాట్లాడుతూ అర్హత ఉన్నప్రతిఒక్కరూ జాబ్ కార్డు ను పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సభ్యులు పి.జయ ప్రకాష్ మాదిగ ,ఎస్.మొగిలిశ్వరయ్య,ప్రభు ,కుమార్ , రెడ్డెప్ప,వెంకట రామయ్య,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన గణితావధానం...



**వి.కోట అక్టోబర్ 29(ఆంధ్ర పత్రిక):** వికోట మండలంలోని ఖాజీపేట ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన గణితావధాన మహాప్రక్రియ విద్యార్థులను ఆకట్టుకుంది. సాహిత్యానికే పరిమితమైన అవధాన ప్రక్రియను అరుణ్ శివప్రసాద్ గణితానికి అన్వయించడం శుభపరిణామమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ అవధాన ప్రక్రియలో భాగంగా "పై" విలువలో 100వ దశాంశం వరకు కోరిన స్థానంలో గల అంకె, 1 నుంచి 100 వరకు గల సంఖ్యల ఘనములు,ఘనమూలాలు, కోరిన తేదీన గల వారం పేరును ,100 కోట్లకు లోపు గల సంఖ్యల 5వ మూలాలను చెప్పడం, 1 నుంచి 50 లోపు గల ప్రధానసంఖ్యలతో భాగించినప్పుడు వచ్చే దశాంశ విలువలను కాలిక్యులేటర్ కంటే వేగంగా చెప్పడం మొదలైనవి సభికులను అబ్బురపరచాయి. ఈ కార్యక్రమంలో పృచ్ఛకులుగా గణిత ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, సాంబశివ,జయపాల్, షాకిరాబాను,నవనీత, షబ్బీర్, జోహైల్ , జీనత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోమల పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

**సోమల ,అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** సోమ ల మండలం సోమల పోలీస్ స్టేషన్ లో దసరా ఉత్సవాలు సందర్భంగా ఆయుధ పూజ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్,ఎస్. ఐ శివ శంకర్ ఆద్వర్యం లో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజ లో తాము ఉపయోగిస్తున్న ఆయుధాలను, పూజలో ఉంచి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ పూజకు మండల నాయకులను ఆహ్వానం పలికారు. ఈ పూజ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లోమాజీ వైస్ ఎం.పి.పి ఉమాపతి నాయుడు , మాజీ సర్పంచ్ ,శ్రీనివాసులు నాయుడు,మాజి ఎం.పిటి,సి,రమేష్ నాయుడు ,మునిరాజ నాయుడు, వి.జనార్ధన్, హెడ్ కానిస్టేబుల్ దేవరాజులు, నగేష్, బాల చంద్ర, బుడ్డ నాయక్ ,మోహన్,సుధారాణి, సావిత్రి, ధనలక్ష్మి నాగరాజు, చలపతి, రిజ్ వన్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అండర్- 17 కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం





**చౌడేపల్లి,అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్ 17 కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. అన్నమయ్య జిల్లా రాయచోటి నందు రెండు రోజులుగా అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలు రాష్ట్ర స్థాయిలో జరుగుతున్నాయి. ఈ పోటీలలో శ్రీకాకుళం, జట్టును ఓడించి చిత్తూరు జిల్లా బాలికల కబడ్డీ టీం ప్రథమ స్థానంలో నిలచింది. చిత్తూరు జిల్లా కబడి టీంకు చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో ఆతిథ్యం ఇచ్చారు. క్యాంపుకు సహకరించిన చౌడేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, కేసి నవీన్ బాబు, క్యాంపుకు సహకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి, అన్నారు. కబడ్డీ క్రీడలో బాలికలు రాణించడానికి మన పాఠశాల పి ఈ టి రాజేంద్ర కృషి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు విజయం సాధించినందుకు స్థానికులు ఉపాధ్యాయులు జట్టును అభినందించారు.

## గంజాయి అమ్మిన వ్యక్తి అరెస్టు



**పీలేరు అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని పీలేరు లో గంజాయి అమ్మిన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇటివల పీలేరులో 5 రోజుల క్రితం ఇంటర్ చదువుకొనే ఇద్దరు యువకులు గంజాయి మత్తులో వుండగా రైలు క్రిందపడి అనుకోని విధముగా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. భాధిత కుటుంబ సభ్యులను అన్నమయ్య జిల్లా విద్యా సాగర్ నాయుడు స్వయంగా వెళ్లి పరామర్శించగా, వారు తెలిపిన విషయము బట్టి ఎక్కడెక్కడ గంజాయి తాగుతున్నారు, కొంతమంది గ్యాంగ్ గా ఏర్పడి స్థానికంగా గంజాయి అమ్ముతున్నవారి వివరాలు తెలపగా సదరు వారిని తీసుకు వచ్చి విచారించగా షేక్ మహబూబ్ బాష, పీలేరు సంబంధించిన వ్యక్తి సుమారు 20 మందికి పైగా పీలేరు టౌనులో ఉన్న యువతకు గంజాయి అమ్ముచున్నట్లు తెలిసింది వారిని పిలిచి విచారించి, షేక్ మహబూబ్ బాష, వయస్సు 45 సం.లు తండ్రి లేట్ ఖాదర్ బాష, రాజీవ్ నగర్ కాలని, పీలేరు అనునతనిని అదుపులో తీసుకోవడం జరిగింది , ఇతను ప్రధానంగా పీలేరు లో గంజాయి అమ్ముతున్నాడు, సదరు గంజాయి తాగితే, ప్రజల ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిసి అమ్ముతున్నందున, పై చనిపోయిన ఇద్దరు విద్యార్థులు ఇతను అమ్మిన గంజాయి కొనినట్లు, పైవారి చావుకు ఇతనే భాధ్యుడు అయినందున ఇతనిని కఠినంగా శిక్షించాలని వచ్చిన ఫిర్యాదు ఆదారంగా మంగళవారం ఉదయం 11.30 గంటకు, పీలేరు టౌన్, గోరీలతోపు వెనక వైపు, రాజీవ్ నగర్ వద్ద పీలేరు C.I అరెస్టు చేసి, ఇతని వద్దనుండి సుమారు 20 కేజీల గంజాయిని స్వాధీనము చేసుకోని పీలేరు పి.యస్. క్రైం.నెం.391/2024 లో భాగంగా 105 BNS act 2023 (Culpable Homicide not amounting to Murder), మరియు సెక్షన్ 20(b)(ii)(C) r/w Sec.8(c) of NDPS Act 1985 వర్తింపు చేయడమైనది. ఇతనిని ఈదినము కోర్టులో హాజరు పరుస్తాము. ఇతను విచారణలో ఇతను ఎవరెవరి దగ్గర గంజాయి కొన్నాడు, ఎవరికీ అమ్ముచున్నాడు అన్న విషయము మీదా ఆరాతీయడం జరిగింది, త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తాం అని జిల్లా యస్.పి గారు తెలిపినారు. గత 5 సం.ల కాలములో 2019 సం,. నుండి ఇప్పటివరకు అన్నమయ్య జిల్లాల్లో 44 గంజాయి కేసులు నమోదు అయివున్నవి. సుమారు 810 కిలోలు స్వాధీనము చేసుకోని 172 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఈ సం. 2024 జూన్ నుండి అక్టోబర్ వరకు 9 కేసులు నమోదు కాగా, అందులో 51 మంది ముద్దాయిలు గుర్తించడం జరిగింది, వారిలో 43 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇక ముందు ఎవరైనా జిల్లాలో గంజాయి తాగి చనిపోతే, అమ్మినవారిపై కఠిన చర్యలు తీసుకొంటామని, వారిని బాధ్యులను చేస్తామని జిల్లా ఎస్పీ వి. విద్యసాగర్ నాయుడు ఐపీఎస్ తెలిపారు .గంజాయి వ్యసనం హానికరం, మత్తుకు బానిసలు కావద్దు...జీవితాన్నీ నాశనం చేసుకోవద్దు, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి, మాదక ద్రవ్యాలు అరికట్టుట లో యువత భాగ్యావ్యం కావాలి, గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పత్రిక ముఖముగా తెలిపినారు.

## ప్రదాన కూడలిలో తనిఖీలు



ఎమ్మిగనూరు. అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక) పట్టణంలోని పలు ప్రదాన కూడలిలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి. సర్కిల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రదాన ప్రాంతాల్లో ఆక్రమణలు. స్ట్రీట్ లైటింగ్. శానిటేషన్. వాటర్ వర్క్స్ తదితర సమస్యలపై పరిశీలన చేసి రోడ్డు పై పశువులు. కుక్కల బెడద వల్ల ప్రజలు ఇబ్బందులు గురి కాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించారు. ఈ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు శ్రీకపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హోమ మహోత్సవాలు

**తిరుపతి, అక్టోబరు 29,( ఆంధ్ర పత్రిక):** పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోకకల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హోమ మహోత్సవాలు జరుగనున్నాయి. నవంబరు 2వ తేదీన హోమ మహోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. నవంబరు 2 నుంచి 4వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హోమం, నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామివారి హోమం, నవంబరు 8న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. అదేవిధంగా నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహోమం(చండీహోమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం), నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హోమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హోమాల్లో భాగంగా నవంబరు 7న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 29న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి.

**హోమ మహోత్సవాలకు విశేష ఆదరణ**

శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హోమ మహోత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హోమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హోమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హోమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హోమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

## బియ్యం పంపిణీ ప్రక్రియను సక్రమంగా చేయాలి

### బియ్యం గోదాం తనిఖీలు :- సబ్ కలెక్టర్



**ఎమ్మిగనూరు.అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక)** :సబ్సిడీ బియ్యం పంపిణీ ప్రక్రియ వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా కార్డు లబ్ధిదారులకు సక్రమంగా సరఫరా చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం పౌరసరఫరాల గోదాం పాయింట్ ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాంలో నిల్వ ఉంచిన సబ్సిడీ బియ్యం రికార్డులు. భద్రతా తదితర అంశాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందించే సబ్సిడీ బియ్యం పంపిణీ వ్యవస్థ ఎలాంటి అక్రమాలు చోటు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శేషుఫణి. పౌర సరఫరాల శాఖ ఉప తహాశీల్దారు మహేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రీసర్వేలో భూ సమస్యల పరిష్కారానికై గ్రామసభలు

### త్వరలోనే తాగునీటి సమస్యను పరిష్కరిస్తా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**మంత్రాలయం అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక)** : గ్రామాల్లోఉన్న భూ సమస్యలను పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వము గ్రామసభలు ఏర్పాటు చేసిందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ తెలిపారు. సోమ వారం మండల పరిధిలోని రచ్చుమరి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచ్చుమర్రిలో మొత్తం 4488.94 ఎకరాలు భూమి ఉందని,ఎల్ పి నెంబర్లు 3636 ఉన్నాయని ,ఇందులో ప్రభుత్వం భూమి 858.64 ఎకరాలు పట్టా భూమి, 3630.30 ఎకరాలు ఎండోమెంట్ భూమి 138.70 ఎకరాలు భూమి ఉందని ఆయన తెలిపారు. ఇందులో ఏవైనా పొరపాట్లు ఉన్నా గ్రామసభలు ద్వారా వచ్చిన అర్జీలను పరిశీలించి అందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. మంత్రాలయం తాహ్సిల్దార్ రవి అధ్యక్షతన గ్రామ సభలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఉన్న తాగునీరు,డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని న్యాయవాది విజయ్ కుమార్, గ్రామస్తులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే గ్రామాలలో తాగునీటి డ్రైనేజీ పారిశుధ్య సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని గ్రామస్తులు అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా రచ్చుమర్రి గ్రామానికి చెందిన నిధులు కోరగా దాదాపుగా నాలుగు నెలలు కావస్తున్నా పంచాయతీ కార్యదర్శి ఇవ్వలేదని ఆయన పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ న్యాయవాది విజయ్ కుమార్ కోరారు. తదనంతరం సిపిఎం నాయకులు భాస్కర్ యాదవ్ సాగునీటి ప్రాజెక్టులు ధ్వంసమై నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పట్టించుకోలేదని వాటిపైన కూడా దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ ను కోరారు వెంటనే మరమ్మత్తులు చేపట్టే రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి,మండల సర్వేయర్ అశోక్,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాసరాజు , ఆర్ ఐ ఆదాము గ్రామ రెవెన్యూ అధికారి నరసప్ప ,గ్రామ ఇంచార్జి సర్వేయర్ తిమ్మేషులు, ఊరుకుందు ఆచారి నవీన్ కుమార్ అనూష, శోభ,కీర్తి వీఆర్వోలు ఆనందం ప్రభాకర్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తులకు టీటీడీ ఈవో దీపావళి శుభాకాంక్షలు



**తిరుమల, అక్టోబరు 29, (ఆంధ్ర పత్రిక):** ఈనెల 31వ తేదిన దీపావళి పర్వదినాన్ని పురస్కరిం చుకుని టీటీడీ ఈవో జె.శ్యామలరావు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమని శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారని తెలిపారు. అందరూ ధర్మమార్గంలో నడవడం ద్వారా శ్రీవారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ ఈవో కోరారు.

## 7న మిక్సిడ్ రైస్ టెండర్ మరియు వేలం.

**తిరుపతి, అక్టోబరు 29, (ఆంధ్ర పత్రిక) :** తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండి ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన బియ్యంను నవంబరు 7వ తేదీన టెండర్ మరియు వేలం వేయనున్నారు. ఇందులో మిక్సిడ్ బియ్యం 13,880 కేజిలు టెండర్ మరియు వేలంలో ఉంచనున్నారు. ఆసక్తి గలవారు నవంబరు 7వ తేదీలోపు "కార్యనిర్వహణాధికారి, టీటీడీ" పేరిట రూ. 25,000/- ఈఎండి, సీల్డ్ టెండర్‌తో పాటు తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం, జనరల్ మేనేజర్(వేలం) కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు టెండర్లను తెరవడం జరుగుతుంది. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429, నంబర్లలో కార్యాలయం వేళల్లో, టిటిడి వెబ్‌సైట్ www.tirumala.org సంప్రదించగలరు.

## దివ్యాంగుల అభ్యున్నతికి సెక్రేడ్ సంస్థ కృషి : ఫౌండర్ డైరెక్టర్

**ఎమ్మిగనూరు. అక్టోబర్ 29 (ఆంధ్ర పత్రిక):** దివ్యాంగుల సంఘాల అభ్యున్నతికి సెక్రేడ్ సంస్థ కృషి చేస్తోందని సెక్రేడ్ సంస్థ ఫౌండర్ డైరెక్టర్ తిప్పన్న పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నాన్ గజిటెడ్ విశ్రాంతి భవనం నందు సెక్రేడ్ సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఏరియా వాలెంటర్ బి. రామాంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏడు మండలాల దివ్యాంగుల సంఘాల నాయకులకు సమావేశానికి ముఖ్య అతిథిగా సీ ఆర్పిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ లిగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండర్ సెక్రేడ్ సంస్థ డ్కెరెక్టర్ మాట్లాడుతూ సెక్రేడ్ సంస్థ 1994 సంవత్సరం ఆవిర్భావించడం జరిగింది. రెండు గ్రామాల్లో 46 మందితో కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా రూరల్ పరిధిలో చేయడం జరిగింది. ఆ అనుభవం తోనే ముఖ్యంగా చేస్తున్న సెక్రేడ్ సంస్థ బహోార్థర మైన కార్యక్రమం సామాజిక దివ్యాంగుల పునరావస్థ అంటే దివ్యాంగులని సమాజంలోనే వారి కుటుంబాలోనే పునారవస్థ చేయాలని ముఖ్య ఉద్దేశం అన్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా రూరల్ పరిధిలో పనిచేస్తుందన్నారు. సెక్రేడ్ సంస్థ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం ఎక్కువ మండలాలు వెనుకబడినవి హొలగుంద. కౌతాళం. కోస్గి. ఎమ్మిగనూరు. మంత్రాలయం. డోన్. ప్యాపిలి. పత్తికొండ మండలాల్లో ఎక్కువ దివ్యాంగుల అవసరాలను వారికి వున్న సమస్యలను తీర్చడానికి వనరులను సమకూర్చిడానికి సెక్రేడ్ సంస్థ ముందుకు వెళ్ళుతుందన్నారు. గ్రామాల్లో సంఘాలు ఏర్పడి దివ్యాంగులను గుర్తించి సంఘాలన్ని కలిపి మండల సమాఖ్యలు 26 మండలాల సమాఖ్యలను కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసుకున్నారు. వారివారి కార్యక్రమాలు జరుపుకోనెందుకు ఉద్దేశంతో సిద్దాంతాలు ముందుకు పోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘాల నాయకులు రంగేష్. పెద్దయ్య. హనుమంతు. వీరాంజనేయులు. మారుతి ప్రసాద్. శ్రీనివాసులు. నాగరాజు. గుంటెప్ప తదితరులు పాల్గొన్నారు.



# వెలుగొండ ప్రాజెక్టు నీటిని దొనకొండకు అందించి
# మా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలి

## మంత్రులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వినతి





**కురిచేడు ,అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):**పశ్చిమ ప్రకాశానికి జీవనాడిగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు నేడు మంత్రుల బృందం ఈ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించడం అభినందనీయమని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీలి అన్నారు. నేడు మంగళ వారం యర్రగొండ పాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పరిశీలించిన రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రివర్యులు, శ్రీ నిమ్మల రామానాయుడు , విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి , జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా , ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ , ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు , కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి , మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి , సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ , కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ , 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ మరియు వెలుగొండ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసితో వెలిగొండ ప్రాజెక్టు ప్రాంతాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సందర్శించి దొనకొండ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్ట్ నీటిని అందించాలని కోరారు. మెట్ట ప్రాంతంగా ఉన్న దొనకొండ ప్రాంతంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఉన్నాయని కరువు ప్రాంతంగా ఉందని జీవనాధారం లేక అక్కడి ప్రజలు హైదరాబాదు, బెంగళూరు, చెన్నై కు వలసలు వెళుతున్నారని ఆమె వివరించారు. అందుకే వెలుగొండ నీటిని దొనకొండకు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

గతంలో మన ప్రభుత్వం ఉన్న ప్పుడు ఈ ప్రాజెక్టును దొనకొండకు నీటిని అందించే కాలువల కు ప్రణాళికను రూపొందించారు. అయితే తర్వాత వచ్చిన వైసిపి పాలకులు ప్రాజెక్టును పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం లో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కాలువలను తీయిస్తే వెనుకబ డిన దొనకొండ వంటి ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. దీనిపై మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కూడా వెలుగొండ ప్రాజెక్టు నీటిని దొనకొ ండ పంపించాలని గతంలో కోరానని కూడా ఆమె వివరించారు. దీనిపై నీటిపారుదల శాఖ మాత్యులు రామానా యుడు సాను కూలంగా స్పందించినట్లు లక్ష్మీ వివరించారు.

# సమన్వయంతో ముందుకు వెళదాం

## కూటమి నేతల సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 29, (ఆంధ్రపత్రిక) :** సమన్వ యంతో ముందుకు వెళ్దామని కూటమి నేతల సమావేశంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. మంగళవారం పశ్చిమ శాసన సభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) కూటమినేతలు, కార్యకర్తలతో భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుజన చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్ప న కోసం ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇటీ వల విజయదీపం పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని రూపొం దించామని పదిమంది విశ్రాంత ఐఏఎస్ ల బృందం క్షేత్రస్థాయి లో పర్యటించి అంగన్వాడీలు, ప్రైమరీ పాఠశాలల్లో పర్యటించి ప్లే స్కూల్ చిన్నారులకు, బాల బాలికలకు, ఆహ్లాదకరమైన వాతా వరణంలో విద్యను అందించడం, గర్భిణీ స్త్రీలకు అందిం చవలసిన పోషకాహారం మరియు సులభతరమైన కాన్పుల కోసం మెటర్నటీ వైద్యశాలలను కుడా ఏర్పాటు చేస్తున్నామని సుజనా తెలిపారు. టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ ఎన్నికల్లో 47 వేల పైచిలుకు మెజారిటీ ఇచ్చిన పశ్చిమ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి పనిచేస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కూటమినేతలు షేక్ బాజీ, పైలా సోమినాయుడు, బుల్లా విజయ్, మల్లెపు విజయలక్ష్మి, గుడివాడ నరేంద్ర రాఘవ, ఉమ్మడి చంటి, డివిజన్ల అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# మహిళల అక్షరాస్యత ఉల్లాస్ ధ్యేయం







**మచిలీపట్నం, అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):** జాతీయ విద్యా విధానం 2020 యొక్క మార్గదర్శకాలను అమలు చేయడానికి వయోజన విద్య యొక్క అన్ని అంశాలతో ఏర్పడిన నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా రూపొందించబడిన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమం ఉల్లాస్ జిల్లా స్థాయి శిక్షణా శిబిరం ని మంగళవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు .నూతన విద్యా విధానం 2020 నందలి ప్రధాన భాగమైన 2027 నాటికి 100% అక్షరాస్యత అందించాలనే లక్ష్యంతో భాగంగా పొదుపు సంఘాలలోని మహిళలకు, పాఠశాలలో పనిచేసే మధ్యాహ భోజన పథక నిర్వాహకులకు, అంగన్వాడీ ఆయాలు, నైట్ వా చ్మెన్లకు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రాథమిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, అందించడమే ముఖ్య ఉద్దేశ్యం గా 2024-25 సం?లో కృష్ణాజిల్లా వ్యాప్తంగా 8,750 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ద డానికి లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా వయోజన విద్యా సంచాలకులు మహమ్మద్ హాజీ బేగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి కమిటీ సభ్యులైన మండల అభివృద్ధి అధికారులు, సెర్ప్ ఎపిఎంలకు శిక్షణా శిబిరం నిర్వహిచడం జరిగింది. ఉల్లాస్ ప్రోగ్రామ్ యొక్క లక్ష్యాలు మండల స్థాయిలో నిర్వహించబడిన శిక్షణా తరగతుల విధివిధానాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. పొదుపు సంఘాల మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల చేపడతూ ఆర్థిక సాధికారికతతో సాధించేలా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. దీనికి అవసరమైన సాంకేతిక సహాయం టి.సి. ఎస్. వారి ద్వారా అందజేయబడుతుందని తెలిపారు. దీని కోసం ఏ విధమైన లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా చదువు చెప్పడానికి ముందుకు వచ్చే వాలంటీర్లకు ప్రశంసా పత్రము ఇవ్వబడుతుందన్నారు. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె . రామారావు వయోజన విద్య లక్ష్యం 100% సాధించవలసిన ఆవశ్యకత గూర్చి వివరించారు. 21వ శతాబ్దపు పౌరునకు అవసరమైన క్లిష్టమైన జీవ నైపుణ్యాలు గురించి తెలిపారు. డిప్యూటీ సిఇఓ ఆనంద్ కుమార్, రిసోర్స్ పర్సన్ అప్పినేడి పోతరాజు, రిసోర్స్ పర్సన్ నాదెళ్ళ మురళీ కృష్ణ వయోజనుల కోసం రూపొందించబడిన పాఠ్య పుస్తకం ద్వారా పాఠ్యాంశాలను ఎలా బోధించాలో, భాష, గణితం నందు సామర్థ్యాలు ఎలా మెరుగుపరచాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ శేఖర్ సింగ్ ఏడి 2 మనోహర్ నాయక్ వయోజన విద్యా సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వానంగా రాజ్ కమల్ రోడ్

## రోడ్డు వేయాలని ఆ ప్రాంత కంపెనీ యజమానులు విన్నపం



**మంగళగిరి ,అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):** మంగళగిరి మండలంలోని చినకాకాని గ్రామ పరిధిలోని జాతీయ రహదారి నుండి నిడమర్రు గ్రామం వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు అద్వానంగా తయారయింది. దీనివలన ఆ ప్రాంతంలో ఉన్న కంపెనీలో పనిచేసే వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నట్లుగా నారాయణ, అనిమిరెడ్డి, మురళి, బాబు, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మంగళవారం సాయంత్రం మంగళగిరి పెన్షనర్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో 13 కంపెనీలు పెట్టి ఉంటున్నామని తెలిపారు. 600 మంది కార్మికులు నిత్యం ఈ కంపెనీల్లో పని చేస్తూ వెళుతూ ఉంటారని చెప్పారు.

జాతీయ రహదారికి పడమర వైపు చిన్న కాకాని నుండి గుండు గొలుసు వరకు జాతీయ రహదారి నిర్మాణం జరుగు తుంది. ఈ నిర్మాణ పనుల రోడ్డంతా అద్వానంగా ఉండి గోతులు మా యంగా మారిపోయిందని వాపోయారు. ఈ దారిలోనే రైతులు, కూలీ లు పంట పొలాలకు వెళుతూ వస్తున్నారని వారు కూడా ఇబ్బంది గుర వుతున్నారని చెప్పారు. హాయ్ ల్యాండ్ రోడ్డు మార్గంలో వెళ్లేందుకు కూ డా వీలు పడటం లేదని తెలిపారు. హాయ్ ల్యాండ్ వారు ప్రైవేటు సిబ్బ ందిని పెట్టి వాహనాలను రానివ్వడం లేదని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు కలగజేసుకొని రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



**వినుకొండ ,అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):** వినుకొండ పట్టణంలోని గంగినేని ఫౌండేషన్ ద్వారా నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన రొడ్డ భవాని నరసరావుపేట పట్టణంలోని డిగ్రీ చదువుతుంది. తండ్రిని కోల్పోయి చదువులకు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో గ్రామంలోని నాయకులు రోడ్డ వీరాంజనేయరెడ్డి సహకారంతో మంగళవారం వినుకొండ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద విద్యార్థినికి గంగినేని ఫౌండేషన్ అధినేత గంగినేని రాఘవ మాస్టారు, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జి.వి.రమణ రావు చేతులమీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జి.వి.రమణ రావు మాట్లాడుతూ గంగినేని ఫౌండేషన్ రొడ్డ భవానికి నిరుపేద విద్యార్థినికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గంగినేని ఫౌండేషన్ ద్వారా ఇవ్వడం జరిగిందని, గంగినేని ఫౌండేషన్ స్థాపించి ఎంతోమందికి పేదవారికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న గంగినేని ఫౌండేషన్ అధినేత రాఘవ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ వారు భవిష్యత్తులో ఇలానే ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డ వీరాంజనేయరెడ్డి, బత్తుల గోవిందరాజులు, బోడపాటి రామారావు, శ్రీను నాయక్, ఐలా నరసింహారావు, పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి అభివృద్ధిపనులపై

## ఎమ్మెల్యే సుజనా సమీక్ష



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 29, (ఆంధ్రపత్రిక) :** ఇంద్రకీలాద్రిపై దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థాన ంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) పరిశీలించారు. ఆలయ ఈవో కేఎస్ రామారావు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈవో కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన దుర్గగుడి మాస్టర్ ప్లాన్ను పరిశీలించామని ఆలయ అభివృద్ధికి అవసరమయ్యే సలహాలను, సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. అధికా రుల, ప్రజాప్రతినిధుల అందరి సమన్వయంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేశామన్నారు. త్వరలో జరగబోయే భవాని దీక్ష విరమణలు కూడా విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. భవానీలకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో అమ్మవారి ఆశీస్సులతో ఇంద్రకీలాద్రిని, పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వెస్ట్ ను బెస్ట్ గా మార్చి ఆదర్శ నియోజవర్గంగా తీర్చుదిద్దుతామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. అనంతరం దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఈవో కేఎస్ రామారావు సుజనా కు స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాలను అందజేశారు.

# సెయింట్ ఆన్స్ విద్యార్థులకు పోష్ యాక్ట్ 2013పై అవగాహన



**వేటపాలెం, అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో మంగళవారం పోష్ యాక్ట్ 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ వుమన్ ఎట్ వర్క్ ప్లేస్ యాక్ట్ 2013లో కళాశాల లలో చదివే విద్యార్థులకు అవగాహన తప్పనిసరి అన్నారు. మహిళా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ద్వారా విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలను కలుగజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసిసి కమిటీ ప్రిసైటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ నాగ ధనలక్ష్మి మాట్లాడుతూ సెక్సువల్ హరాస్మెంట్ ఎలా ఉంటుంది ఎలా ఫిర్యాదు చేయాలి ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తామో అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంబంధిత వీడియో క్లిప్పింగ్లను చూపించి ఆక్ట్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఐసీసీ కమిటీ సభ్యులు జై కవిత, షేక్ రజియా సుల్తానా, ఎం ప్రసన్నకుమారి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె విరమణ

## జీతాలు చెల్లించిన కాంట్రాక్టర్




**మంగళగిరి, అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు సమ్మెకు దిగారు. క్లాప్ ఆటోడ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేశారు. దీంతో కాంట్రాక్టర్ దిగివచ్చి వేతనాలను చెల్లించడం జరిగింది. కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, కాంట్రాక్టర్ లు సి ఐ టి యు నాయకులతో చర్చలు జరిపారు. ఈ క్రమంలో కార్మికుల సమస్య లు పరిష్కరిస్తామని, పెండింగ్లో ఉన్న జీతాలు వేస్తామన్నారు. జీతం పెంచడం గురించి సిఐటియు నాయకులు అడగ్గా కాంట్రాక్టర్,ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు. నవంబర్ నెలలో తేల్చి చెప్తామని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు విషయంలో నవంబర్ లో సరిచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆదివారాలు సెలవు విషయంలో అంగీకరించినట్లు తెలిపారు.

ఈ విధంగా చర్చలు ముగిశాయి ఏ విషయం నవంబర్ నెల తేల్చి చెప్పకపోతే డిసెంబర్ నెలలో మళ్లీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని కార్మికుల పక్షాన సిఐటియు నాయకులు అన్నారు. ఈ చర్చల్లో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ చెంగయ్య , సిఐటియు పట్టణ కార్యదర్శి బాలాజీ, రవి, శీను పాల్గొన్నవారిలో ఉన్నారు.

# అద్వానంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయండి

## ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు



**వినుకొండ ,అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):** వినుకొండ నియోజకవర్గంలో అద్వానంగా ఉన్న రోడ్లను మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి అధికా రులను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు. వినుకొండ పట్టణ పరిధిలోని రోడ్ల మరమ్మత్తుల ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాట్లాడు తూ నియోజకవర్గంలో గుంతల మయమై అధ్వానంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వైసిపి ఐదేళ్ల అసమర్థ పాలనలో అభివృద్ధిని మరిచి రోడ్లపై తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదు కాబట్టే రోడ్లు అధ్వానంగా మారి ప్రమాదాలకు నిలయ ంగా మారాయని అన్నారు. ప్రమాదాల రహిత రాష్ట్రంగా మార్చడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం 4 వే, 6 వే రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆర్ అండ్ బి అధికారులు, టిడిపి,జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పల్నాడు నయా భూస్వాములుగా

# సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యాలు

## పరిశ్రమలు నిర్మించని భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### - సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయ రాజు



**గురజాల, అక్టోబర్ 29(ఆంధ్రప్రత్రిక):** పల్నాడు జిల్లా లోని గురజాల నియోజకవర్గం పరిధిలో దశాబ్దం క్రితం 6 వేల ఎకరాలు భూములు తీసుకోని పరిశ్రమలు నిర్మించని సంస్థలు వలన రైతులు ఏడాదికి రూ.100 కోట్ల మేర వ్యవసాయ ఉత్పత్తుల నష్టం జరిగిందని సిపిఎం దాచేపల్లి మండల కార్యదర్శి ఆంజనేయ రాజు ధ్వజమెత్తారు. మంగళవారం దాచేపల్లి మండల కేంద్రంలో మీడియా తో మాట్లాడారు. పరిశ్రమల కోసం భూములిచ్చిన రైతులకు ఇప్పటి వరకు జరిగిన ఆలస్యానికి ఎకరానికి 2 లక్షల నష్టపరిహారం తో పాటు ఫ్యాక్టరీ నిర్మించే వరకు సంవత్సరానికి 10 వేలు కౌలు చెల్లించాలని ఈ మేరకు ఫ్యాక్టరీ యాజమాన్యాలను డిమాండ్ చేశారు.సరస్వతి సిమెంటు ఫ్యాక్టరీ భూములు రీ సర్వే చేయి ంచటాన్ని ఆహ్వానిస్తున్నామని,ప్రభుత్వం 10 సంవత్సరాలకు ముందు 6 వేల ఎకరాలకు పైగా మం డలం లో భూములు తీసుకున్న ఇమామి, అదానీ, మై హెూం, సరస్వతి, అంబుజా సిమెంటు కంపెనీలు ఇంతవరకు పరిశ్రమలు నిర్మించలేదని,ఆ భూములన్నింటిని రైతులకు అప్పగించాలన్నారు .వేల ఎకరాల వ్యవసాయ భూమిని తీసుకోని పరిశ్రమలు నిర్మించలేకపోవడం వలన మండలానికి సంవత్సరానికి కనీసం 100 కోట్ల వ్యవసాయోత్పత్తుల నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధేవిదంగా వేల మందికి వ్యవసాయం ద్వారా అందుతున్న ఉపాధి ఆగిపోయిందన్నారు. భూములు తీసుకుని 10 సంవత్స రాల లోగా పరిశ్రమలు నిర్మించకపోతే ఆ భూమి ప్రజలకు ఇవ్వాలని చట్టం చెప్తుందని ,ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని రాజు ఆరోపించారు. ఈజ్ ఆఫ్ డూఇంగ్ బిజినెస్ పేరిట పెట్టుబడిదారులకు భూములు ఇస్తున్నారు తప్పితే తీసుకున్న భూముల్లో పరిశ్రమలు నిర్మించనీ వారిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు. పరిశ్రమలకు భూములు ఇస్తే తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్న రైతులకు ఉన్న భూమి పోయి కూలీగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే యాజమాన్యాల దగ్గర నుండి భూములు తీసుకోని రైతులకు ఇవ్వాలని ,యాజమా న్యాలు పరిశ్రమ కడతాం అంటే డెడ్ లైన్ తీసుకోని ఇప్పటి వరకు జరిగిన ఆలస్యానికి రైతులకు ఎకరానికి 2 లక్షలు నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ నిర్మించి ఉత్పత్తి మొదలయ్యే వరకు రైతులకు ఏడాదికి ఎకరా కి 10 వేల రూపాయలు కౌలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# వ్యవసాయ శాఖ ఆర్ ఎస్ కె ఉద్యోగులకు
# సి ఎల్ ఎస్ పీ డి ఎస్ ఎస్ యాప్‌లపై అవగాహన



**ఎ. కొండూరు, అక్టోబర్ 29 (ఆంధ్రప్రత్రిక):** అన్ని పైర్లలో తెగుళ్ళు గుర్తించి ఎటువంటి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలో తెలుసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ టి. మాధవిలత కోరారు. మంగళవారంస్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డివిజన పరిధిలోని వ్యవసాయ శాఖ ఆర్.ఎస్. కె ఉద్యోగులకు సి ఎల్ ఎస్, పీ డి ఎస్ ఎస్ యాప్ లపై అవగాహన కల్పిం చారు. అనంతరం కంభంపాడు గ్రామంలోని ప్రత్తి, వరి పైరులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులతో కలిసి తెగులు గుర్తించాలని తెగుళ్లు మరియు మొక్కల్లో పోషకాహార లోపా ల నివారణకు శాస్త్రవేత్తలు అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు. ఫలితంగా అనవసరమందులు వినియోగించకుండా తక్కువ ఖర్చుతో సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ. జి.కెనడి, ఏ.డి.ఏ. మోనీషా, అన్ని మండలాల ఏవోలు, ఏ ఈవో లు ఆర్.ఎస్.కె. సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత సిలిండర్ పథకం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించింది. ఎల్లుండి నుంచి అమలయ్యే ఈ పథకానికి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి 3 సిలిండర్లను లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేయనుంది. తొలి విడత చెల్లింపుల్లో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం రూ. 895 కోట్లు విడుదల చేసింది. డీబీటీ విధానంలో ఉచిత సిలిండర్ నగదును లబ్ధిదారుని ఖాతాలో జమ చేయనుంది. ఉచిత సిలిండర్ కోసం పాత విధానంలోనే గ్యాస్ ఏజెన్సీ నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి గ్యాస్ బుక్ చేసుకోవచ్చు. ఆయిల్ కంపెనీ యాప్‌లోనూ బుక్ చేసుకోవచ్చు. ఇప్పటికే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతాలు లింక్ అయిన గ్యాస్ వినియోగదారులకు సబ్సిడీ సొమ్ము అకౌంట్లలో జమ అవుతుంది. బుక్ చేయగానే లింక్ అయిన నంబర్‌కు మెసేజ్ వస్తుంది. సిలిండర్ తీసుకునేటప్పుడు డబ్బు చెల్లిస్తే 48 గంటల్లో అంతే మొత్తం ఖాతాల్లో డిపాజిట్ చేస్తారు.

# 1.19 లక్షల ఎకరాలకు నీళ్ళు అందించాలి..

(మొదటిపేజీ తరువాయి)

కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పాలన వెలిగొండ ప్రాజెక్టుకు శాపంగా మారిందని, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, రిజర్వాయర్ పనులు, నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, ఒక రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు వెలు గొండ జాతికి అంకితం అనడం, జగన్ మార్క్ మోసం.. దగా అని దుయ్యబట్టారు. నిర్వాసితులను హౌస్ అరెస్ట్ చేసి జగన్ వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభిం చారని, రెండో టన్నెల్‌లో తవ్విన రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రెండో టన్నెల్ 12వ కిలో మీటర్ దగ్గర మూడేళ్ళ క్రితమే టన్నెల్ బోరింగ్ మెషిన్ పాడై ఉంటే దానిని ఎందుకు బయటకు తీయలేకపోయారని ప్రశ్నించారు. ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా జగన్ విధ్వంసమే కనిపిస్తోందన్నారు. కాగా రెండు దశల్లో వెలుగొండ ప్రాజెక్టును వెనువెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఫేజ్-1లో హెడ్ వర్క్స్, రెండు టన్నెల్స్, ఫీడర్ ఛానెల్, రిజర్వాయర్, రెగ్యులేటర్ వంటి నిలిచినపోయిన పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నాటికి 1.19 లక్షల ఎకరాలకు నీళ్ళు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఎపిని గాడిలో పెడతాం

(మొదటిపేజీ తరువాయి)

పునర్నిర్మిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. షర్మిల కుటుంబ సమస్యను తెదేపాకు అంటగట్టడం బాధాకరమని.. వైకాపా అబద్ధాలు చెప్పి నిజాలు చేయాలని చూస్తోందన్నారు. కుటుంబ సమస్యను బహిర్గతం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

# విమాన టికెట్ల ధరలను నియంత్రించాలి

(మొదటిపేజీ తరువాయి)

విమాన సంస్థలు దోచుకుంటున్నాయని మండిపడ్డారు. మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కలిపిస్తే ప్రైవేట్ విమానయాన సంస్థలు అడ్డగోలుగా టికెట్ రేట్లు పెంచుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రయాణ దూరం మారనప్పుడు టికెట్ ధరలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ప్రజలను లూటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటలిజెన్స్ విభాగం ఏం చేస్తోంది.... భారత్ దేశ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఫ్లైట్ టికెట్ ధరలు నిర్ణయించాలని సూచించారు. విమానయాన టికెట్ల రేట్లపై నియంత్రణ ఉండాలన్నారు. విమానయాన శాఖ ప్రజల కోసం పని చేయాలన్నారు. విమానయాన టికెట్ల ధరలు ప్రజలకు అనుకూలంగా ఉండాలని వెల్లడించారు. కార్పొరేట్ వ్యక్తులే కాదు సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా విమానాల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. విమానయాన సంస్థలకు బాంబు బెదిరింపులు వస్తుంటే ఇంటలిజెన్స్ విభాగం ఏం చేస్తోందని ప్రశ్నించారు. సైకలాజికల్ టెర్రర్‌కు గురి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఉగ్ర మూకలు రెచ్చిపోతున్నాయన్నారు. విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఇంటెలిజెన్స్ వైఫల్యమంటూ విరుచుకుపడ్డారు. విమానయాన సంస్థలు టికెట్లు ధరలను నియంత్రించకపోతే అది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అవుతుందన్నారు. ప్రపంచంలో హంగర్ ఇండియా 112 వ స్థానంలో ఉందన్నారు. ట్రైన్‌లో కూడా వందే భారత్ పేరిట టికెట్ల రేట్లు పెంచారని నారాయణ పేర్కొన్నారు.

# పుంగనూరు అల్లర్ల కేసు..

(మొదటిపేజీ తరువాయి)

కేసుల్లో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. అయితే, ఈ రెండు కేసుల్లో ఎంపీ మిథున్ రెడ్డితో సహా ఐదుగురికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది ఏపీ హైకోర్టు.. ఇక, వారిపై ఎలాంటి చర్యలకు పూనుకోవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది..కాగా, పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డి పర్యటనతో ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం విదితమే.. పరస్పరం దాడులతో పుంగనూరులో విధ్వంసమే జరిగింది.. ఈ నేపథ్యంలో టీడీపీ నేతల ఫిర్యాదుతో ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్పతో పాటు మరికొంతమంది వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు అయ్యాయి.. మరో ఫిర్యాదుతో మిథున్ రెడ్డి, రెడ్డప్పలపై సెక్షన్ 307తో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు వైసీపీ నేతల ఫిర్యాదులతో టీడీపీ శ్రేణులపై కూడా కేసులు నమోదు చేసిన విషయం విదితమే.. పుంగనూరు పోలీసులు జులై 19 హత్యాయత్నం సహా రెండు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. జులై 18వ తేదీన పుంగనూరును కుదిపేసిన ఘటన నేపథ్యంలో ఈ కేసులు పెట్టారు.. రెడ్డప్ప నివాసానికి మిథున్ రెడ్డి వచ్చిన సమయంలో కూటమి మరియు వైసీపీ క్యాడర్ మధ్య ఘర్షణలు చెలరేగాయి.. ఈ ఘటనలో ఇద్దరు పోలీసు సిబ్బందితో సహా 12 మందికి పైగా గాయాలపాలయ్యారు.. అనేక వాహనాలు ధ్వంసమైన విషయం విదితమే..

# కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,అక్టోబరు 29 :** క్యాన్సర్ రోగుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యాధితో బాధపడుతున్న వారికి ఊరట నిచ్చేలా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మూడు ప్రధాన ఔషధాల ఎంఆర్‌పీ ధరలను తగ్గించింది. ఈ మేరకు నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ మూడు క్యాన్సర్ నిరోధక ఔషధాల ధరలు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో చికిత్సలో వాడే ట్రాస్టుజుమాబ్, ఒసిమెర్టినిబ్, దుర్వాలుమాబ్ అనే మందుల ధరలు తగ్గనున్నాయి. ఈ వ్యాధి నిరోధానికి వినియోగించే మందులు బాగా ఖరీదైనవి. సామాన్య ప్రజలకు సైతం వాటిని సరసమైన ధరలకు అందించాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని మోదీ సర్కార్ తెలిపింది. ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్ 2024-25లోనే వీటికి కస్టమ్స్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ విభాగం ఈ మూడు మందులపై కస్టమ్స్ డ్యూటీని రద్దు చేసింది. అలాగే జీఎస్టీ రేటు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. ఈ మేరకు ఎంఆర్‌పీని తగ్గించాలని తయారీదారులను ఎన్‌పీపీఏ ఆదేశించింది. ధరల మార్పు గురించి డీలర్లు, రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లు, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని సూచించింది.

# కిమ్ హత్యకు కుట్ర..?

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎన్ఐఎస్) పార్లమెంటరీ ఆడిట్ సెషన్‌లో ఈ విషయాలను వెల్లడించింది. కమ్యూనికేషన్ జామింగ్ వాహనాలు, డ్రోన్‌లతో కిమ్‌పై దాడులు జరిపే అవకాశాన్ని గుర్తించినట్లు తెలిపింది. దీంతో ఆయనకు భద్రతను పెంచినట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో సామాజిక కార్యకలాపాల్లో ఎక్కువగా కనిపిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఏడాదిలో దాదాపు 110 కార్యక్రమాలకు హాజరైనట్లు గుర్తించింది. మరోవైపు కిమ్ తాత కిమ్ ఇల్-సుంగ్ ఏర్పాటుచేసిన క్యాలెండర్, దేశ భావజాలానికి చెందిన జూచేని కిమ్ సర్కారు పాటించడం ఆపేసినట్లు ఏజెన్సీ తెలిపింది. దీనికి బదులుగా దేశంలో కిమ్ తనదైన ముద్ర ఉండేలా కొత్త భావజాలాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం.

# మోదీపై ఖర్గే మండిపాటు

(మొదటిపేజీ తరువాయి)

యత్నిస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. “ నరేంద్ర మోడీజి మీరు నియమిం చిన చైర్‌పర్సన్ మాధబి పురి సెబీలో సృష్టించిన తెగులును ఇప్పుడు మీరు రక్షించలేరు. వెల్లడవు తున్న వాస్తవాలు ఆమె స్థానాన్ని నిలబెట్టుకోనీయలేవు” అని ఎక్స్‌లో పేర్కొన్నారు. సెబీ పవిత్రతను ప్రధాని దెబ్బతీశారని ధ్వజ మెత్తారు. సంవత్సరాల శ్రమతో భారతదేశ మార్కెట్ రెగ్యులేటరీ నిర్మితమైందని, దాని పవిత్రతను దెబ్బతీయడంతో కోట్లాది చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారుల కష్టార్జితమైన పొదుపు ప్రమాదంలో పడిందని ధ్వజమెత్తారు. ఈ అంశంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు పిలుపునిస్తూ.. “ మీ ప్రియమైన స్నేహితుడు అదానీకి మీరు గుత్తాధిపత్యాన్ని ఎలా కట్టబె ట్టారో కూడా వెల్లడిస్తుంది. ఈ సిండికేట్‌లో ప్రతి అంశాన్ని విచారించడానికి సమగ్రమైన జెపిసి అవసరం” అని నొక్కి చెప్పారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ సెబీ చైర్మన్ మాధబిపురికి రక్షణ కల్పిస్తోందని మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కూడా మండి పడ్డారు. “ సెబీ చీఫ్‌కి సంబంధించి ఈ రోజు మరో అంశం బహిర్గతమైంది. మాధబి పురిని రక్షించడానికి ప్రభుత్వంపై ఉన్న నిర్బంధం ఏమిటని రాహుల్ గాంధీ తన వీడియోల ద్వారా ప్రశ్నిస్తున్నారు. ఆమె ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తుందా అని ప్రశ్నించారు. ప్రత్యేకించి నిశ్చయాత్మక సాక్ష్యం, వాస్తవాలు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నప్పుడు తప్పు చేసిన వ్యక్తిని రక్షించడం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదు” అని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సోమ వారం కొన్ని వీడియోలను తన యూట్యూబ్ చానెల్‌లో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పవన్ ఖేరా సెబీ చైర్మన్ మోసాలను పవన్ ఖేరా వివరించడం ఆ వీడియోల్లో కనిపిస్తోంది.

# సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య బీమా

(మొదటిపేజీ తరువాయి)

పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ. 5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ. 5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ. 5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన



వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించలేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

# చంద్రబాబుతో కపిల్‌దేవ్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా.. రాష్ట్రంలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుపై చర్చించారు. సమావేశం అనంతరం కపిల్ దేవ్ మీడియాతో మాట్లాడారు. క్రీడలపై సీఎం చాలా ఆసక్తిగా ఉన్నారు. గోల్ఫ్ గురించి ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఇండియన్ గోల్ఫ్‌కు అధ్యక్షుడిగా ఉన్నా. ఎక్కడ భూమి ఇస్తారనేది ప్రభుత్వానిదే నిర్ణయం. స్పోర్ట్స్ సిటీ ఇస్తే చాలా సంతోషిస్తా అని కపిల్ దేవ్ తెలిపారు. అనంతపురం, అమరావతి, విశాఖలో గోల్ఫ్‌కోర్సులు పెడతామని కేశినేని చిన్ని తెలిపారు. ఏపీ అంబాసిడర్‌గా ఉండాలని కపిల్‌దేవ్‌ను కోరాం. రాష్ట్రంలో గోల్ఫ్ అభివృద్ధి చేయాలనే యోచనలో ఉన్నాం. గోల్ఫ్ డ్రైవింగ్‌కు రేంజ్‌లు సిద్ధం చేస్తాం. తదుపరి సమావేశాల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయంగా ఆడేలా చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను వెలికి తీస్తాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి విస్తృత కార్యక్రమాల గురించి చర్చలు జరిగినట్లు తెలు



స్తోంది. సోమవారం రాత్రి విజయవాడకు చేరుకున్న టీమిండియా మాజీ కెప్టెన్, మంగళవారం సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. కాగా, ప్రస్తుతం విశాఖపట్నంలో ముడసర్లోవలో ఓ గోల్ఫ్ కోర్టు ఉందనే సంగతి తెలిసిందే. అమరావతిలో మరో గోల్ఫ్ కోర్ట్ ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# ఎపికి పరిశ్రమలు రావాలి..

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నారు. తాజాగా రెండ్ మండ్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో పాటు శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ అయిన లోకేష్... ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృ త్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగు తోందనీ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పెట్టుబడులకు అన్నివిధాల అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. ముందుగా సత్య నాదెళ్లతో జరిగిన సమావేశంలో క్లౌడ్-ఆధారిత ప్లాట్‌ఫామ్‌లను అమలు చేయడం, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగు పరచడం, స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రో సాఫ్ట్ సహకారాన్ని అందించాలని లోకేష్ కోరారు. ఏఐ ప్రాజెక్టులకు అనువుగా ఉన్న అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తయారు చేయాలని భావిస్తున్నామని, ఇందులో భాగంగా అమరావతి లో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని లోకేష్ వివరించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవ స్థను ఏర్పాటు చేస్తున్నామని, వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాల్సింది గా కోరారు. ఏపీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పర్యా వరణ వ్యవస్థను ఒకసారి మా రాష్ట్రానికి వచ్చి పరిశీలించమని కోరిన లోకేష్ ఏపిలో పెట్టుబడులకు గల అవకాశాలను పరిశోధించాలని, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి ప్రణాళికల్లో అధు నాతన సాంకేతికను ఏకీకృతం చేయడానికి భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ మైక్రోసాఫ్ట్ సీఈఓను కోరారు. లోకేష్‌తో భేటీ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా ఉందని చెప్పారు. అనంతరం శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ కంపెనీ సీఈవో శంతను నారాయణ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శంతను నారాయణన్ మాట్లాడుతూ అడోబ్ కంపెనీ ప్రస్తుతం డిజిటల్ మీడియా, క్లౌడ్-ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉంది. ఫోటోషాప్, అక్రోబాట్, ఇల్లస్ట్రేటర్ వంటి సాధ నాలను మరింత అందుబాటులోకి తెచ్చామని, సృజనాత్మకత, డాక్యుమెంట్ ఉత్పాదకత, ఏఐ-పవర్డ్ ఇన్నోవేషన్స్ రంగంలో ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ వెర్షన్స్ ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అలాగే శాన్‌ఫ్రాన్సిస్కోలోని యాపిల్ సంస్థ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యాన్ని కలిశారు.

# మెరుగుపడిన గాలిలో నాణ్యత

(మొదటిపేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,అక్టోబరు 29 :** దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరు గుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయి లోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది.

# ‘అమ్మగా’ నాకు ఇద్దరు సమానమే

(మొదటిపేజీ తరువాయి)

అడ్డు కోవడానికి ఎంత ప్రయత్నించినా.. జరగ కూడనివి అన్ని తన ముందే జరిగిపోతున్నాయని ఆమె ఆవేదన చెందారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి ఎన్నో అసత్యాలు చెప్పారని అన్నారు. ఈ మేరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులకు ఆయన సతీమణి విజయమ్మ బహిరంగ లేఖ రాశారు. అబద్దాల పరంపర కొనసాగుతుందని చెప్పారు. జగన్, షర్మిల పేరిట వైఎస్ కొన్ని ఆస్తులు పెట్టారని తేల్చిచెప్పారు. ఇది ముమ్మాటికీ ఆస్తులు పంపకం కాదని అన్నారు. షర్మిలకు వైఎస్సార్ ఆస్తులు ఇచ్చారని లిస్టు చదివారు. అలాగే జగన్ పేరిట పెట్టిన ఆస్తుల జాబితా కూడా చదివి ఉండాల్సింది. ఆడిటర్‌గా ఉన్న విజయసాయిరెడ్డికి అన్నీ తెలుసు. ఇంటి బంధువుగా ఎంవోయూపై వైవీసుబ్బారెడ్డి సంతకం చేశారు. మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం బాధ కలిగించింది. అబద్దాల పరంపర కొనసాగకుండా ఉండేందుకే నిజం చెబుతున్నా. అమ్మగా నాకు ఇద్దరు సమానమే.. అలాగే వైఎస్సార్ మాట కూడా ముఖ్యమే. ఆస్తులు ఇద్దరు బిడ్డలకు సమానం అనేది నిజం. నలుగురు పిల్లలకు ఆస్తులు సమానంగా ఉండాలన్నది వైఎస్సార్ ఆజ్ఞ. బాధ్యత గల కొడుకుగా జగన్ ఆస్తులను సంరక్షించాలి. ఆ మేరకు వైఎస్సార్ చివరి రోజుల్లో ఆయనకు జగన్ మాట ఇచ్చారు. నాన్న నీ తర్వాత పాప మేలు కోరే వారిలో నేనే మొదటివాడిని అని.. వైఎస్సార్‌కు జగన్ మాట ఇవ్వడం కూడా నిజం. ఈ విషయం 'నాలో నాతో వైఎస్సార్' పుస్తకంలో ఎప్పుడో రాశానని విజయమ్మ స్పష్టం చేశారు. అమ్మగా నాకు ఇద్దరూ సమానమే. అలాగే ఆస్తులు ఇద్దరికీ సమానమనేది నిజం. అయితే ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు బాధ కలిగిస్తున్నాయి. తల్లిగా అన్యాయం జరిగిన బిడ్డ పక్షాన ఉండటం నా విధి, ధర్మం. ఇంట్లో ఒకబిడ్డకు ఇంకోబిడ్డ అన్యాయం చేస్తుంటే చూసి తట్టుకోవడం కష్టం. హక్కు ఉంది కాబట్టే పాప షర్మిలకు రూ. 200 కోట్ల డివిడెండ్లు ఇచ్చారు. పాపకు హక్కు ఉంది కాబట్టే ఎంవోయూ రాసుకున్నారు. ఎంవోయూలో ఉన్న సరస్వతి షేర్స్ వందశాతం.. ఎంవోయూలో లేని యలహంక ప్రాపర్టీ వంద శాతం వెంటనే ఇస్తానని.. జగన్ అప్పుడే మాట ఇచ్చి సంతకం పెట్టాడు. వైఎస్సార్ ఉన్నప్పుడు ఆస్తులు పంచలేదు.. అందరం కలిసే ఉన్నాం. ఇప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని వివరించారు. అన్నీ తెలిసీ ఇప్పుడు విజయసాయిరెడ్డి అవాస్తవాలు మాట్లాడారు. వీటన్నింటికీ అప్పుడు.. ఇప్పుడూ నేనే సాక్షిని. అటాచ్‌మెంట్‌లోలేని ఆస్తుల్లోనూ పాపకు అన్యాయం జరిగింది. రాజకీయాల్లో జగన్ చెప్పినట్టే పాప చేసింది. ఇష్టం వచ్చినట్టు మాట్లాడవద్దని అందరినీ కోరుతున్నానని విజయమ్మ తన లేఖలో వెల్లడించారు.

# హామీలకు కట్టుబడి ఉన్నాం..

(మొదటిపేజీ తరువాయి)

ఆక్రమణలు, దౌర్జన్యాలు, దాడులతో పరిశ్రమలను దెబ్బతీశారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. రాష్ట్రంలో పారిశ్రామిక వ్యవస్థ మొత్తాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అలాంటి కష్టాల నుంచి తమను తాము కాపాడుకోవాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారన్నారు. విశాఖ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల మైనింగ్ అధికారులు, క్వారీ యజమానులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. “ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. 80 శాతానికి పైగా పూర్తి అయిన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరానికి కేంద్రం నుంచి రూ. 12 వేల కోట్లు తీసుకొచ్చాం. నాలుగు నెలల్లో ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి రంగంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలనే శ్వేత పత్రాలు విడుదల చేశాం. ప్రజలకు ఉచితంగా ఇసుక అందించి తీరు తాం అనే మాటకు కట్టుబడి ఉన్నాం.. అమలు చేస్తున్నాం కూడా. నిర్మాణ రంగాన్ని బలోపేతం చేయడం కోసం ఉచితంగా ఇసుక అందించడమే కాకుండా.. జీఎస్టీని కూడా ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకున్నాం. గత సీఎం చర్యల కారణంగా మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇసుక తవ్వకాలకు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కానీ ఉన్నంత మేరకు ప్రజలకు ఉచితంగా ఇసుక అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. బోటు మెన్ అసోసియేషన్ల ద్వారా కూడా ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చాం. సొంత వాహనాల్లో ఇసుక తీసుకెళ్లేవారికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తున్నాం. రవాణా ఛార్జీలు, లోడింగ్ ఛార్జీలు చెల్లించి లారీల ద్వారా కూడా తీసుకెళ్లేందుకు అనుమతించాం. రాష్ట్రంలో నిర్మాణ రంగం అభివృద్ధి బాటలో నడవాలి.



# గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై చర్చ**

**- దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బాబు**



**విజయవాడ,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక):** బడ్జెట్ సమావేశాలపై సిఎం చంద్రాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించినట్లు సమాచారం. బుధవారం జరగబోయే అసెంబ్లీ సమావేశాల కార్యచరణ గురించి గవర్నర్‌కు సిఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అలాగే బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలంటూ గవర్నర్‌ను సీఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలతోపాటు రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సీఎం వివరించినట్లు తెలుస్తుంది. గత సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైంది. అలాగే బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలను సైతం ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అదే విధంగా ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను సైతం సీఎం హోదాలో చంద్రబాబు.. గవర్నర్‌కు వివరించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాజ్ భవన్‌కు వెళ్లి కలిశారు. తన సతీమణి భువనేశ్వరితో కలిసి రాజ్ భవన్ కు వెళ్లిన చంద్రబాబు..గవర్నర్ దంపతులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అస్వస్థకు గురైన గవర్నర్ సతీమణి సమీరా నజీర్ గారి ఆరోగ్య పరిస్థితిని గురించి సీఎం చంద్రబాబు, భువనేశ్వరి గారు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

**పలు రకాలుగా**

**యంగ్ ఇండియా నమూనాలు**

**సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు**

**హైదరాబాద్,అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** ఫ్యూచ ర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ,రహదారుల నిర్మణానికి సంబం ధించి ప్రణాళికలు సిద్దం అవుతున్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని నిర్మాణానికి మెగా సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. ఈ క్రమంలో ఇక పనులు కూడా వేగం పుంజుకోనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని రూపొందించారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మెగా కంపెనీ రావడంతో నిర్మాణాలకు సంబంధించి పలు నమూనాలను సర్కారు తయారు చేయించింది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశంలో అందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా ఆర్కిటెక్ట్ ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మేఘా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. నవంబరు 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా కంపెనీ ఇటీవలే రూ. 200 కోట్ల విరాళం అందించింది. అదానీ కంపెనీ సైతం రూ. 100 కోట్ల విరాళం అందజేసింది.








# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

**– ఎస్ఆర్ఎం విద్యార్థులతో హెూం మంత్రి అనిత**

**– ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంసలు**

**మంగళగిరి, అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలనీ, అప్పుడే విజయం తథ్యమని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ పూర్తి చేసి విజయవంతంగా తిరిగి వచ్చిన ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు, ప్రొఫెసర్లు మంగళవారం మధ్యాహ్నం విజయవాడ వెళ్లి హెూం మంత్రి అనితను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత విద్యార్థులను పేరు పేరునా అభినందించారు. కేవలం చదువులకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాల్లో విద్యార్థులు విరివిగా పాల్గొనాలని సూచించారు. వినూత్న కార్యక్రమాలను రూపొందించిన ఎస్ఆర్ఎం యాజామాన్యాన్ని మంత్రి అనిత ప్రశంసించారు. యాత్రలో పాల్గొన్న మహిళా విద్యార్థినుల అనుభవాలను అడిగి తెల్సుకున్నారు. ఉదయం 11 గంటలకు యూనివర్సిటీలో జరిగిన అభినందన సభలో యూనివర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, డీన్ డాక్టర్ భరద్వాజ్లు లతో పలువురు డైరెక్టర్లు యాత్రలో పాల్గొన్న విద్యార్థులు, డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ త్రిపాఠీల ధైర్య సాహసాలను ప్రశంసించారు. యూనివర్సిటీ పీఆర్వో వేణుగోపాల్ యాత్ర కొనసాగిన తీరును పాత్రికేయులకు వివరించారు. అనంతరం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణలో పాల్గొన్న విద్యార్థులు తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. విద్యార్థులు సోహన్, వేదాంశ్, ఆకాష్, ఆదిత్య, చందన, భవ్యశ్రీ, శ్రీవర్ధిని, డాక్టర్ రంజన, రామ్, సంజన, రమ్యశ్రీ, ప్రకాశ్ జాదవ్లకు పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయన్, పంకజ్ భల్వేరియా, తదితరులు పాల్గొన్నారు.



## వెలిగొండ టన్నెల్ పరిశీలించిన నిమ్మల రామానాయుడు



**యర్రగొండపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పరిశీలించిన రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి, నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఎర్రగొండపాలెం తెలు గుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్‌రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీకి రిటైర్డ్ ఏఎస్పీ "సాయన" రాజీనామా



**అమరావతి, అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ మాజీ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సాయన సుశీలరావు రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి పంపినట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు .2019 ఎన్నికల్లో లో అఖండ మెజారిటీ సాధించిన జగన్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారన్నారు .తన ఐదేళ్ల పదవీకాలంలో రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఎలాంటి చర్యలు ఆయన తీసుకోలేదన్నారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా తప్పిదాలు ,పొరపాట్ల నుంచి గుణపాఠాలు నేర్చుకోకుండా జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని కొనసాగించడం ఇష్టం లేకనే వైసీపీకి రాజీనామా చేసినట్టు సుశీల రావు తన లేఖలో పేర్కొన్నారు. 2019లో ఆ పార్టీలో చేరిన తాను పార్టీ విజయం కోసం పనిచేశానన్నారు .ముఖ్యంగా గుడివాడ, మచిలీపట్నం నియోజకవర్గాలలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపుకు కృషి చేశానన్నారు .వై యస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న ఐదేళ్లలో ఆయన్ను ఒకసారి కలిసే అవకాశం కూడా దక్కలేదని అయినప్పటికీ ఓర్పు, సహనంతో ఆ పార్టీలో కొనసాగానన్నారు .ఇప్పటికీవైసిపి లో కాని ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో గాని ఏమాత్రం మార్పు కానరాకపోవడంతో తాను రాజీనామా చేసినట్టు ప్రకటించారు .





## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి వైభవంగా పవిత్ర సమర్పణ

**తిరుపతి, అక్టోబరు 29, (ఆంధ్రపత్రిక) ;** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా



**విజయవాడ, అక్టోబరు 29 (ఆంధ్రపత్రిక) :** గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదామును మంగళవారం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈవీయంలను భద్రపరిచిన జిల్లా ఎలక్షన్ గోడౌన్ కు వేసిన సీల్డ్ లను, ఈవీఎంల రక్షణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాల నిఘా ను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపవలసి ఉంటుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో డిఆర్ఓ వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి మధుబాబు, అధికారులు,సిబ్బంది ఉన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com